గోతెలుగు.కామ్
చక్కటి కుటుంబ వార పత్రిక

# జూన్ 2017
# కథలు




"దేశభాషలందు తెలుగు లెస్స" ఒక్కొక్కక్షరం కూడబలుక్కుంటూ మొత్తం వాక్యాన్ని చదివిన శార్వరి తనలో తానే ఒక చిరునవ్వు నవ్వుకున్నాడు.

తనకున్న పరిధిలోని తెలుగు సాహితీ సంఘాలకు శార్వరి అంటే ఒకింత గౌరవం. అయితే వ్యక్తిగతంగా తెలుగు సాహిత్యానికి, అతనికి ఉన్న సంబంధం చాలా తక్కువ.

అమెరికాలోని పేరెన్నిక గలిగిన వైద్యుల్లో ఒకరైన డాక్టర్ శార్వరిని తెలుగు భాషా సంఘాలు గుర్తుపెట్టువడానికి కారణం అతని తండ్రి తెలుగు సాహితీ రంగం గుర్తుపెట్టుకోదగ్గ గొప్ప రచయిత కావడమే. "తెలుగు బిడ్డ" అనే కలం పేరుతో అతను చేసిన రచనలు అతనికి తెలుగు సాహితీ రంగంలో ఒక స్థానాన్ని సుస్థిరం చేశాయి. అంతా తన తండ్రి గొప్పదనమే తప్ప, శార్వరి తెలుగు భాష వికాసానికి చేసింది ఏమి లేదు. ఆ విషయం అతనికి కూడా తెలుసు.

తన తండ్రి జయంతోత్సవాలను పురస్కరించుకుని ఒక ప్రవాస భారతీయ సంఘం పంపిన ఆహ్వానం మేరకు ఆ సభకు వచ్చిన శార్వరి, దూరంగా ఉన్న తన తండ్రి ఛాయాచిత్రాన్ని చూస్తూ ఒకసారి తన గత జ్ఞాపకాల్లోకి వెళ్ళాడు.

చిన్నప్పటి నుండి తనకు, తన తండ్రికి వ్యక్తిగతంగా ఉన్న అనుబంధం చాలా తక్కువ. తాను ఎప్పుడూ తల్లి చాటు బిడ్డే. తన తండ్రి గొప్ప రచయిత అయినప్పటికీ, ఆయన రచనల గురించి గానీ, వాటి ఆవశ్యకత గురించి గానీ తెలుసుకోవాల్సిన అవసరం తనకు ఎప్పుడూ కలగలేదు.

చిన్నప్పటి నుండి తన తల్లిదండ్రులకు దూరంగా, అమ్మమ్మ వాళ్ళ ఇంట్లో పెరిగిన శార్వరికి జీవిత లక్ష్యాలు వేరే ఉండేవి. అతనికి ఆదర్శమూర్తి తన మామయ్య. ఆయన అప్పటికే అమెరికాలో పేరెన్నిక గల వైద్యుడు కావడం వలన, అతని తోటి డాక్టర్లు కూడా అప్పుడప్పుడు ఇంటికి వస్తుండేవారు. ఇంట్లో వైద్య వృత్తికి సంబంధించిన చర్చలు ఎక్కువగా జరగడం, వాటికి సంబంధించిన వాతావరణం ఎక్కువగా ఉండడం వల్ల శార్వరి కూడా ఆ విషయాలు ఆసక్తిగా వినేవాడు. కొన్నాళ్ళకు తనకు కూడా మంచి డాక్టర్ అవ్వాలనే కోరిక బలంగా ఏర్పడింది.

శార్వరి ఆసక్తిని గమనించిన అతని మామయ్య తనను ఆ దిశగా ప్రోత్సహించి, మెడిసిన్ చదివించాడు. కొంతకాలానికి శార్వరి కూడా మంచి డాక్టరుగా పేరు తెచ్చుకున్నాడు.

అమెరికాలో ఉంటున్నప్పుడు, భారతదేశంలో ఉన్న తన తండ్రితో ఎప్పుడో ముక్తసరిగా మాట్లాడడం తప్పితే, అంతకు మించి వారి మధ్య ఉన్న బాంధవ్యాలు కూడా అంతంత మాత్రమే. అయినా సరే తన తండ్రి అంటే అతనికి ఏదో తెలియని ప్రేమ, గౌరవం. ఆయన గురించి వచ్చే వార్తలు, వచ్చిన పురస్కారాల గురించి తప్పకుండా తెలుసుకునేవాడు.

అయినా ఏదో తెలియని లోపం.. చిన్నప్పటి నుండి తనకు ఆంగ్లమే పరమావధి అయిపోయిన క్రమంలో.. తెలుగు రాసే అలవాటే పూర్తిగా తగ్గిపోయింది. ప్రస్తుతం తెలుగులో ఒక వాక్యం పూర్తిగా చదవాలన్నా ఎంతో ఇబ్బంది పడాల్సి వస్తోంది. అలాంటి తనను తన తండ్రి అభిమానులు ఏదో ఒక సందర్భంలో గుర్తుచేసుకుంటూనే ఉంటారు. అందుకు కారణం కూడా తన తండ్రే.

శార్వరి తండ్రి తాను రాసిన వీలునామాలో అతని రచనలకు సంబంధించిన సర్వహక్కులూ తన కుమారుని పేరు మీదే ఉండేలా చేయడంతో ఒక బృహత్తర బాధ్యత భుజాలపై పడింది. ఆ బాధ్యతను తాను సక్రమంగా నిర్వర్తించగలనా లేదా? అన్నది మరో మీమాంస. అయినా తనకు తోచింది ఏదో చేస్తున్నాడు. లాభం వచ్చినా, నష్టం వచ్చినా తన తండ్రి రచనలను ముద్రించి జనాల్లోకి తీసుకెళ్లే బాధ్యత తానే మోస్తున్నాడు తప్పితే.. బయట ప్రచురణకర్తలకు ఎలాంటి హక్కులూ ఇవ్వలేదు. అదే తన తండ్రి అభిమానులను తనకు దగ్గర చేసింది.

తాను తన పనుల్లో ఎంత తీరిక లేకుండా ఉన్నా.. అనుకోకుండానే తన తండ్రి అభిమానులతో, తెలుగు సాహిత్య సంఘాలతో

కలిసి పనిచేయడం ప్రారంభించాడు.

అయినా ఏదో తెలియని వెలితి. తన తండ్రి గొప్ప తెలుగు రచయిత అయినప్పటికీ, కనీసం తనకు తెలుగు సరిగ్గా మాట్లాడడం లేదా రాయడం రాదని చింతిస్తుండేవాడు. తాను ఒక నాలుగు వాక్యాలు మాట్లాడితే అందులో కనీసం మూడు వాక్యాలు ఆంగ్లంలోనే ఉండేవి.

అచ్చమైన తెలుగు తాను మాట్లాడగలనా?లేదా అన్న అభద్రతాభావం శార్వరిలో రోజు రోజుకూ పెరిగిపోసాగింది.

"నేను తెలుగువాడిని. నేను తెలుగులో వంద శాతం మాట్లాడడమే కాకుండా.. రాయడం, చదవడం కూడా పూర్తిగా నేర్చుకోవాలి. దీనిని ఒక లక్ష్యంగా మార్చుకోవాలి" ఇలా ఎన్ని సార్లు అనుకున్నా, వృత్తే తన ప్రధమ దైవం అయినంత కాలం, ఈ కోరిక తనకు మూడు నాళ్ళ ముచ్చటే అవ్వసాగింది.

ఇలా గతాన్ని ఒక సారి నెమరువేసుకుంటున్న శార్వరి తన స్నేహితుడు భుజం మీద చేయి వేయడంతో ఈ లోకం లోకి వచ్చాడు. మెడికల్ కాలేజీలో తన సహాధ్యాయి అయిన ఆ స్నేహితుడు తెలుగు భాషాభిమాని కూడా కావడంతో తనతో పాటు ఇలాంటి సభలకు తనను తోడు తీసుకురావడం అలవాటు చేసుకున్నాడు శార్వరి.

ఆ స్నేహితుడు కుర్చీలో కూర్చొని ఆ సభ ఆహ్వాన పత్రాన్ని బయటకు తీసి చదువుతూ "శభాష్ మిత్రమా.. మీ తండ్రి గారి జయంతి సందర్భంగా ఆయన రచనల మీద మీరు ప్రసంగించబోతున్నారని నాకు చెప్పనే లేదు" అనడంతో గొంతులో వెలక్కాయ పడింది శార్వరికి.

అసలు వక్తగా తన పేరు ఆహ్వాన పత్రికలో వేసారనే విషయమే ఇప్పటి వరకు తనకు తెలీదు. ఇప్పుడు పేరు ప్రచురించాక మాట్లాడక పోతే మర్యాదగా ఉండదు. "మరెలా?" సంశయంలో పడ్డాడు. సభా నిర్వాహకులకు ఇప్పుడు ఈ విషయం చెప్పడం కూడా బాగుండదు. మరేం చేయాలి?

సభ జరుగుతున్నంతసేపు ఏదో తెలియని వెలితి మనసును పీడిస్తూనే ఉంది. అందరినీ నవ్వుతూ పలకరిస్తున్నాడు గానీ, తనకున్న తెలుగు ప్రావీణ్యం ఎక్కడ బట్ట బయలవుతుందేమోనని చిన్న టెన్షన్.

చివరకు బల ప్రదర్శన చేసే సమయం రానే వచ్చింది. ఒక క్షణం ఆలోచించి, ఒక చిన్న కాగితం మీద ఏదో రాసి పక్కనున్న వ్యక్తికి అందించి, సభా నిర్వాహకునికి ఇవ్వమని చెప్పాడు. ఓ రెండు నిముషాల్లోనే మైకులో ప్రకటన వచ్చింది. గొంతుకు ఇన్ఫెక్షన్ రావడం వలన శార్వరి గారు ప్రసంగించలేక పోతున్నారని. కాసేపు ఊపిరి పీల్చుకున్నాడు శార్వరి.

******

మరుసటి రోజు ఉదయం.. 6:30 గంటలు. అమెరికా శాన్ ఫ్రాన్సిస్కోలోని ఒక చిన్న ఇల్లు. వరండాలో ఒక నల్లని బోర్డు దర్శనమిచ్చింది. ఆ బల్లకెదురుగా ఉన్న కుర్చీలో శార్వరి కూర్చొని ఉన్నాడు. ఆయనకు ఎదురుగా ఓ ఏడు పదుల వయసున్న వృద్ధుడు ఉన్నాడు. "మీరు నా గురువుగా దొరకడం నా అదృష్టం. మీ శిష్యరికం నన్ను పరిపూర్ణంగా తెలుగు నేర్చుకొనేలా చేస్తుందని కచ్చితంగా నమ్ముతున్నాను అన్నాడు. చిరుమందహాసం చేసాడు ఆ వృద్ధుడు. అతని చేతిలో ఉన్న పుస్తకం పై "తెలుగు భాష విద్యార్ధులకు ప్రాథమిక అంశాలు" అనే పదాలు రాసి ఉన్నాయి. దాని క్రింద రచన- తెలుగుబిడ్డ అనే పదాలు బంగారు వర్ణంలో దేదీప్యమానంగా మెరిసిపోసాగాయి.




పాండూకి తొమ్మిది మంది అమ్మాయిలతో పెళ్ళిచూపులు ఫేయిల్యూర్ అయిన తరువాత ఈ రోజు పదవ అమ్మాయితో

పెళ్ళిచూపులను ఏర్పాటుచేసుకున్నాడు.

అందుకే సదరు పాండు చెప్పలేనంత సంతోషం తో ఊహాలోకం లో విహరిస్తున్నాడు. కారణం ఇవాళ చూడబోయే అమ్మాయి కచ్చితంగా ఫిక్సు అవుతుందని పెళ్ళిళ్ళ పేరయ్య చెప్పాడు. అందుకే తన ఈ పెళ్ళిచూపులకు మామూలుగా ఎప్పుడూ తనతో తీసుకువెళ్ళే వాళ్ళాఫిసులోని ప్రాణమిత్రుడు ప్రభు, తండ్రి లాంటి జ్ఞానమూర్తితో షేర్ ఆటోలో బయలుదేరి పెద్ద బజారు గుడిలో అమ్మవారికి దణ్ణం పెట్టుకుని పిల్లవాళ్ళింటి ముందు దిగాడు పాండు.

వాళ్ళను చూస్తూనే పిల్ల తల్లితండ్రులు సాదరంగా ఆహ్వానించి సోఫాలో కూర్చోబెట్టి ఫ్యాను లేని ఆ గదిలో టేబుల్ ఫ్యానుంచి ఆన్ చేసి యాభై సంవత్సరాలకు పై బడ్డ జ్ఞానమూర్తి ని పక్కనుంచి పాండుని, ప్రభు ని మార్చి మార్చి చూశారు వాళ్ళలో పెళ్ళికొడుకెవరోనన్న సందేహం తో! కారణం వాళ్ళతో పాటు పెళ్ళి చూపులు ఏర్పాటు చేసిన ఆ పెళ్ళిళ్ళ పేరయ్య రాకపోవడమే!

ఇక పిల్లను తయారు చేసే నిమిత్తం పిల్ల తల్లి ఆమె స్నేహితురాళ్ళు పిల్ల వున్న గది లోకి వెళ్ళిపోయారు. ఈ లోపు బజ్జీలు జిలేబీలున్న రెండు ప్లేట్లను తెచ్చి టీపాయి మీదుంచి లాగించమన్నట్టు తలూపి వెళ్ళిపోయింది ఆ ఇంటి పనిమనిషి. పని మనిషితో పలహారాలను అందించటం వాళ్ళ పద్ధతట. పనిమనిషి అటు వెళ్ళడమే తడవుగా లంకనాలు చేసిన వాడిలా రెండేసి బజ్జీలను, జిలేబీలను ఆవురావురంటూ "ఆం..ఆం…" అని తిని టీపాయి మీదుంచిన మంచి నీళ్ళను గటగట తాగేశాడు పాండు. కాసేపయ్యాక కడుపులో ఓ విధమైన వికారంతో కూడుకొన్న గుడగుడలు మొదలవగా పనిమనిషి నడిగి పెరట్లో వున్న టాయ్ లెట్టు లోకెళ్ళి తలుపేసుకున్నాడు. పది నిముషాల తరువాత బయటికొచ్చిన పాండు హొంకి తో తన జిడ్డుముఖాన్ని తుడుచుకుని క్రీకంట పెళ్ళికూతురున్న గది వేపు చూస్తూ పెరట్లోని దండెం తట్టుకొని క్రింద పడి వెంటనే లేచి కుంటుతూ వెళ్ళి సోఫాలో కూర్చున్నాడు. బహుషా పెరట్లో ఏదేని పురుగు తన పైన పడిందేమో పాండూ వీపుకు విపరీతమైన జిల అంటుకుంటుంది. పాండు ఆ జిలకు తట్టుకోలేక లేచి వెళ్ళి గోడకు వీపునేసి పరపర గీక్కొంటున్నాడు. అది గమనించిన మిత్రుడు ప్రభు ఒరేయ్! ఆ పరపరనిక ఆపరా! ఎవరైనా చూడగలరు" అని మెల్లగా అంటే "నో..ఇది నా ఒల్లు… నా వీపు.. నా..

అది పోవటానికి నేనిలాగే చేస్తా .! "అన్నాడు పాండు తన్నెవరూ చూసుండరన్న భావనతో! అయితే ఆ తతంగాన్నంతా లోపలి నుంచి గమనిస్తూ పెళ్ళి చూపులకు తయారవుతున్న పిల్ల కిసుక్కున నవ్వి కింద పడిపోయింది.

"ఏమిటమ్మా! ఏమైంది?" ఆదుర్దాతో తల్లి పిల్లను అడగ్గా కిటికీలోంచి వీపును గోడకేసి గీక్కొంటున్న పాండును చూసింది ప్రక్కనున్న తన ఫ్రెండు ప్రభుకు ఓ చూపు విసురుతూ. ఆమె చూపులకు బిత్తరపోయి కళ్ళు మూసుకున్నాడు ప్రభు. ఇక గీక్కోవడం ఆపి వచ్చి సోఫాలో కూర్చున్నాడు పాండు. అప్పటివరకూ పాండూ చేసిన పిచ్చిపనులను ఊహించుకుని సహించలేక కొద్దిగా గొంతు పెంచి "ఓకే ! అమ్మాయిని పిలిపించండి" అన్నాడు పెద్దమనిషి జ్ఞానమూర్తి .

"ఇదిగో తీసుకువస్తున్నామండీ" అన్న మాట అవతలి నుంచి వినబడ్డంతో అప్సరస లాంటి అమ్మాయిని చూడబోతున్నాడన్న ఆనందంలో తాగుతున్న వేడి కాఫీని షర్టు ప్యాంటు మీద ఒలకబోసుకుని కాలుతున్న నోటిని "వుఫ్" ని మూసుకుని హాంకీతో తుడుచుకుని ఆత్రుతగా అటు చూశాడు పాండు. అప్పుడు పాండు మూతి తాటిముట్టెలా అయ్యింది.

అమ్మాయి హాళ్ళోకొచ్చింది. అక్కడున్న అందరికి చక్కగా నమస్కరించి పాండు ఎదురుగా వున్న కుర్చీలో కాలుమీద కాలేసుకుని కూర్చుంది. అమ్మాయిని చూసిన పాండూకి నోటి వెంట మాట రాలేదు సరి కదా సొల్లు కారిపోయింది. అప్పుడు పిల్లకు ?ఇతను అమాంతం తన్ను కొరికి తినేలా వున్నాడే" అన్న భయం ఆవరించగా తను కూర్చున్న కుర్చీలో మరీ ఒదిగి కూర్చుంది.

నిజం చెప్పాలంటే ఆమె అందగత్తే! అందుకే అక్కడున్న వాళ్ళు ఇద్దర్నీ చూసి "ప్చ్" కాకి ముక్కుకు దొండపండు అనుకున్నారు. అది నిజమవ్వాలంటే తప్పనిసరిగా పిల్ల ఒప్పుకోవాలిగా! ఏమో... ఒప్పుకుంటుందేమో!

అయిదు నిముషాల తరువాత అమ్మాయి లోనికెళ్ళిపోయింది వాళ్ళ నాన్నను లోనికి రమ్మన్నట్టు సైగ చేసి లోనికెళ్ళిన పిల్ల తండ్రి మరో అయిదు నుముషాల తరువాత బయటికొచ్చాడు. పరీక్షల రిజల్టు కోసం ఎదురుచూస్తున్న వాళ్ళలా అందరూ ఆయన ముఖం లోకి చూశారు. మరి ముఖ్యంగా పాండు.

"సార్" అంటూ పిల్ల తండ్రి జ్ఞానమూర్తి దగ్గరకొచ్చి "అమ్మాయి పాండుని ఇష్టపడ్డం లేదట. ప్రక్కనున్న అతని ఫ్రెండు ప్రభుని ఇష్టపడుతోందట" అని అసలు విషయాన్ని చెప్పాడు. షాక్ తిన్నాడు పాండు శూన్యం లోకి వెళ్ళిపోయినట్టు. అంతే ఇంకేమి అంతే ! ఇంకేమి మాట్లాడకుండా బయటికి నడిచారు ముగ్గురు.

"సార్ ! టైమైంది. నేనిటే ఆఫీసుకెళుతున్నాను. మీరు మెల్లగా రండి. విషయాలేమైనా వుంటే ఆఫీసులో మాట్లాడుకుందాం" అంటూ సీరియస్సుగా వెళ్ళిపోయాడు పాండు అటే వస్తున్న షేర్ ఆటో యెక్కి ఆగమన్నా ఆగకుండా.

అప్పుడు ప్రభు " బాబాయ్! ఏమిటిది? అమ్మాయి అంతటి దారుణమైన నిర్ణయం తీసుకుంది" అని జ్ఞానమూర్తి నడగ్గా" ఆ పిల్ల పాండూని రెఫ్యూజ్ చేయడానికి కారణం నాకర్థమైందిరా. చెపుతాలే పద " అన్నాడు జ్ఞానమూర్తి ఓ నేరస్తుణ్ణి చూస్తున్నట్టు ప్రభు ముఖం లోకి చూసి.

"అదేమిటో యిప్పుడే చెప్పండి. నాకు వెంటనే తెలియాలి" అంటూ బీష్మించుకున్నాడు ప్రభు.

"నీ నుంచేరా!" మళ్ళీ ముఖం లోకి చూస్తూ కుండ బద్దలు కొట్టినట్టు అన్నాడు జ్ఞానమూర్తి .

నేనా !" ఆశ్చర్యాన్ని కనబరచాడు ప్రభు.

"అవును. చెపుతాను విను సహజంగా ఇద్దరు అకాచెల్లెళ్ళు వున్న ఇంట్లో పెద్దది అందగత్తైతే చిన్న పిల్ల అందంగా వున్నా లేకపోయినా అక్కకు పెళ్ళిచూపులప్పుడు ఆమెతో పాటు చెల్లిని కూడా ప్రక్కనుంచుతారు. కాని అక్కచెల్లెల్లిద్దరిలో చిన్న పిల్ల అందగత్తైతే ఆమెను ఆ పరిసరాల్లో కనబడకుండా దాచేయడమో లేక దగ్గరి బంధువులిల్లకు పంపడమో లాంటి సంఘటనలు కొన్ని కుటుంబాల్లో జరుగుతుంటాయి. అంటే పెళ్ళిచూపులకొచ్చిన పిల్లాడు ఎక్కడ చిన్నపిల్లను కోరుకుంటాడోనన్నది వాళ్ళ భయం. అదే పాండూ గాడి విషయం లో రివర్సుగా జరిగింది. అంటే అక్కడ ఆడపిల్ల . ఇక్కడ మగపిల్లాడు" అన్నాడు.

"అర్ధం కాలేదు బాబై!" తల పీక్కున్నాడు ప్రభు.

"అదేరా! నువ్వు ఎర్రగా బుర్రగా ఎత్తుగా అందంగా వున్నావ్. వాడేమో నల్లగా లావుగా పొట్టిగా జముడు కాకిలా వున్నాడు. ఇక వాడి కోసమని మనం చూసిన ప్రతి అమ్మాయి వాడితో నిన్ను పోల్చుకుని చూసి నిన్నే ఇష్టపడుతూ వచ్చారన్నది నా బావన. అందుకే ఏ సంబంధం కుదరలేదు. కాకపోతే మనం యింతవరకూ పెళ్ళిచూపులకెళ్ళి చూసిన ఏ అమ్మాయి నోరు విప్పి చెప్పలేదు. ఈ పిల్ల కాస్త డేర్ గర్ల్ కనుక ధైర్యం గా చెప్పింది అంతే!" పూర్తి చేశాడు అసలు విషయాన్ని బయటపెట్టి.

విషయాన్ని అప్పుడు అర్ధం చేసుకున్న ప్రభు కాస్త బాధపడ్డాడు. తన వల్లే అన్ని సంబంధాలు పోయినందుకు పాండుని క్షమించమని అడగాలనుకున్నాడు. రాబోయే ఆదివారం వెళ్ళబోయే మరో సంబంధానికి పాండుతో పాటు తను వెళ్ళకూడదన్న నిర్ణయానికొచ్చి "బాబాయ్! వాడికోసం ఆదివారం నాడు వెళ్ళే ఆ సంబంధానికి నేను రాను" అని అంటుండగా జ్ఞానమూర్తి ఫోన్ మోగింది. ఆ ఫోన్ గంటకు ముందు పెళ్ళిచూపులకొచ్చిన పిల్ల తండ్రి వద్ద నుంచి వచ్చింది. జ్ఞానమూర్తి ఫోన్ బట్టన్ నొక్కి

"యస్...ఓకే..యస్..ఓకే" అని ఫోన్ కట్టేసి హి...హి...హి.. అని నవ్వాడు.

"ఏమైంది బాబాయ్! ఫోన్ లో ఎవరూ?" అడిగాడు ప్రభు. "ఫోన్ లో మాట్లాడింది మనం ఇప్పుడు చూసి వచ్చామే ఆ అమ్మాయి తండ్రిరా!

వాళ్ళకు అందం లేకపోయినా ప్రభుత్వపు ఉద్యోగం లో వున్న కల్లకపటమెరుగని మంచివాడు, గుణవంతుడయిన మన పాండూ నచ్చాడట. త్వరలో ముహూర్తం పెట్టుకోమన్నారు. మనిక ఏ పెళ్ళిచూపులకు వెళ్ళనక్కర్లేదు" అన్నాడు జ్ఞానమూర్తి . ఆ మాటవిన్న ప్రభు ఎగిరిగంతేసి జ్ఞానమూర్తి ని ముద్దుపెట్టుకుని పాండుకు విషయం చెప్పడానికి తన సెల్ ఫోన్ చేతికి తీసుకున్నాడు.




“భార్యా మణీ! నువ్వెంత లీడింగ్ లాయర్ వైనా ఫైనల్ జడ్జిమెంట్ మాత్రం నాదే .నాకు అబ్బాయే కావాలి.”

“ అభ్యంతరము లేదు పదండి అనాధ శరణాలయం నుంచి అబ్బాయిని దత్తత తెచ్చుకుందాం .”

“అంత ఖర్మ నాకేం పట్టింది ? రేపు నీకు పుట్టబోయే బిడ్డ అబ్బాయే కావాలి.”

“అది మన చేతుల్లో వుందా?మన” క్రోమోజోమ్స్ “ ను బట్టి వుంటుంది.

“ఆ సంగతి నాకు తెలుసు . అందుకే టెస్ట్ చేసుకోమని చెప్పేది.”

“అంటే..మగబిడ్డ కాకపోతే చంపేస్తారా?”

“అంట పెద్ద మాటలు యెందుకుగాని అబార్షన్ చేయించుకుంటావ్..థట్స్ ఇట్.”

“నాకు అలా చేయడం యిష్టం లేదు.అమ్మాయి అయినా అబ్బాయి అయినా నా దృష్టి లో ఒకటే.”

“యిక్కడ నీ దృష్టి గురించి గాని నీ అభిప్రాయం గాని డిస్కస్ చేయడం లేదు. నేను నా ఫైనల్ డెసిషన్ చెపుతున్నాను. అర్ధమవుతోందా?”

“యిందులో అర్ధం కాక పోవడాని కేముంది ?మీరు మీ ఫైనల్ డెసిషన్ చెప్పారు. నేను దానితో ఏకీభవిఒచాలన్న రూలేమీ లేదుగా.”

“అయితే నా మాట వినవన్న మాట?”

“అదేమిటీ ఇందాక డెసిషన్ అన్నారు ..యిప్పుడు మాట అంటున్నారు.యిప్పుడు దేనిని నేను వినాలి ? మీ డెసిషన్ ప్రకారం నా గర్భస్త శిశువు అమ్మాయి అయితే చంపుకోవాలి..అదే మీరు చెప్పినట్లు అబార్షన్ చేయించుకోవాలి. ఇక పోతే మాట అన్నారు. మాట్లాడుకుందాం ..మీ డెసిషన్ మారొచ్చు.”

“చస్తే మారదు. మార్చుకోను కూడా .”

“ఓకే స్వామీ !మీరు మారొద్దు ..మీ వ్యక్తిత్వాన్ని మార్చుకోవద్దు.అయినా నా సందేహాన్ని తీర్చు కోవడం కోసం అడుగుతున్నాను. అమ్మాయికీ అబ్బాయికి తేడా ఏమిటి?”

“యిది కూడా చెప్పాలా ? అమ్మాయి అంటే మైనస్. పెంచాలి చదువు చెప్పించాలి కట్నాలు ధారపోసి అల్లుడిని కొనాలి.అదే

అబ్బాయి అయితే? పెంచాలి చదువు చెప్పించాలి..అంతే.. కట్నాలు కానుకలతో కోడలు వస్తుంది. పైగా వీడు జాబు చేసి సంపాదిస్తాడు. యిదంతా ప్లస్ కదా ?"

"అమ్మాయిలు కూడా ఉద్యోగాలు చేస్తున్నారు కదా ?"

"అమ్మాయి సంపాదన అల్లుడి పరం .మధ్యలో సీమంతాలు కాన్పులు ..అంతా మైనస్సే. ఈ మైనస్ అంతా మనమీదే . అర్థమయ్యిందా?"

"అయ్యో! యిందులో అర్థం కాక పోవడాని కేముంది.తెలుగులో జడ్జి మెంట్ ఇచ్చినంత క్లియర్ వుంది.అయితే నాదో స్మాల్ డౌట్. అసలు అబ్బాయిలకు పెళ్లిళ్ళు అవడమే గగనమై పోతున్న ఈకాలంలో కట్నాలు కానుకలు తెచ్చే కోడలు ? అబ్బాయి వుద్యోగం చేసి జీతం తెచ్చి అమ్మా నాన్నల దోసిళ్ళలో పోస్తాడు అనే మీ వూహ బాగానే వుంది కానీ వాడి పెళ్ళాం సంగతేమిటి ? ఒకవేళ మీరన్నట్లు కట్నాలు కానుకలతో వీడిని కొనుక్కున్న కోడలు మీదోసిట్లో జీతం పోస్తుంటే చూస్తూ వూరుకుంటుఒదా?"

"నీకు లక్ష అనుమానాలున్నా నా అంతిమ తీర్పు మారనుగాక మారదు."

"తీర్పు మార్చుకోమని చెప్పడం లేదు. లోకం తీరు గురించి మాట్లాడుతున్నా ."

"సరే ఇంతకీ చెకింగ్ కు వెళుతున్నావా ?లేదా?ఓకే అంటే నా డాక్టర్ ఫ్రెండ్ కు చెప్పాలి.. వాడసలే బిజీ."

"చెప్పండి.వెళ్తాను.రిజల్ట్ వచ్చాక కదా మన ఘర్షణ ."

"మళ్ళీ నన్ను అనొద్దు .అమ్మాయే అని తెలితే అబార్షన్ మాత్రం తప్పదు యిప్పుడే చెపుతున్న."

"ముందు టెస్ట్ అవనివ్వండి . టెస్ట్ అవగానే నేను కోర్ట్ కెళ్ళి సాయంత్రం వస్తాను. అప్పుడు మాట్లాడుకుందాము."

లాయర్ అపూర్వ మరో మాటకు అవకాశఒ      యివ్వకుండా బయలుదేరి పోయింది .

సిటీ లో పేరు మోసిన బిల్డర్ మోహన్ రావు భార్య వెళ్ళిన వైపు చూస్తూ తన మాటే నెగ్గినందుకు గర్వంగా పీలైపోతూ మీసాలు దువ్వేసుకున్నాడు.

******

సాయంత్రం ఆరు దాటి పోయింది.

హడావుడిగా ఆత్రుతగా వచ్చిన మోహన్

"పూర్వా..అపూర్వా !వేర్ అర్ యూ?"

గట్టిగా షౌట్ చేసుకుఒటు హడావుడి పడిపోతున్న భర్తను కూల్ గా చుస్తూ

"పది దాటితే గాని ఇంటి      ముఖం చూడని మీరు ఆరింటికే వచ్చేసారంటే అమ్మాయిని చంపాలనా అబ్బాయిని పెంచాలనా?"

"జోకులాపి విషయం చెప్పు తల్లీ!కాయా      పఒడా?"

"కాయంటే ఏమిటి..పండంటే ఏమిటి ?"

"కాయంటే అమ్మాయ్.. పండంటే అబ్బాయ్. "

"అబ్బో!తమరి కి చాలా కోడ్ భాషలొచ్చే ..అయితే నేనూ అదే భాషలో చెపుతా..మ్మా."

“అర్ధం కాలేదు.”

“కాకపోవడాని కేముఒది మహాశయా. అమ్మాయి అయినా అబ్బాయి అయినా మూడే అక్షరాలు. మొదటి చివరి అక్షరాలు సేమే ..

మధ్యలో వున్న అక్షరాలే తేడా . అమ్మ అనిపిఒచేది అమ్మాయి.అబ్బా అనిపించేది అబ్బాయి.”

“సోదాపి సూటిగా చెప్పు ..అంటే అబార్షనా?”

“కాదు కాదు కానే కాదు.”

“మరి?మ్మా అన్నావు..అంతే అమ్మాయి అనేగా ?”

“ఔను అమ్మాయే అన్నాను..అబార్షన్ అనలేదుగా ?”

“మార్నింగే నేను చెప్పాగా ?”

“నేను కాదన్నానా?చెప్పింది మీరు నేను కాదుగా?”

“అంటే?అమ్మాయినే కంటానంటావ్?”

“అబ్బా నా మనసు చదివినట్లు యెంత కరెక్ట్ గా చెప్పారో థాంక్స్ అండి”

“అంతా నీ యిష్టమే నన్నమాట? మొగుడి మాటకు విలువ లేదా ?”

“కోర్టులో జడ్జిగారు మేము చెప్పింది అంతా వింటారు. విలువ చేసే మాటకే విలువిచ్చి తీర్పు యిస్తారు. యిదీ అంతే .మీరు చెప్పారు .విన్నాను .మాటలో విలువ వుంటే విలువ యిస్తాను.లేదంటే లేదు.”

“అంతే యిప్పుడు తమరు జడ్జి అన్న మాట ?”

“నా విషయాలలో ఎప్పుడు నేనే జడ్జిని. ఇది నా విషయం . నాకు పుట్టబోయే నా బిడ్డ విషయం .”

“అయితే ఈ విషయంలో నేను కూడా జడ్జినే ..నన్ను నామాటను ఖాతరు చేయని నీతో ..”

“కలిసి వుండడం సాధ్యం కాదు అంటారు.సూపర్ జడ్జిమెంట్ సర్. ఐ అప్రిషియేట్ యువర్ వేల్యూబుల్ జడ్జిమెంట్ సర్.”

“నేనేదో జోక్ చేస్తున్నానని అనునుకుంటున్నావా?ఐ మీనిట్”

“నేనేమీ ఆషామాషీగా తీసుకోవడం లేదు.లాబ్ లో రిజల్ట్ వినగానే మీ తీర్పు ఈ క్లైమక్స్ సీన్ వూహించేసుకున్నాను. “

“అయితే యింకా ఆలస్యమెందుకు ?”

“ఆలస్య మంటు ఏమీలేదు. మీ తీర్పు రాగానే మావాళ్ళకు మెసేజ్ యిచ్చాను. వాళ్లు రాగానే నా సామానుతో నేను వెళ్ళిపోతాను. కేవలం సామానే.మీకు మా నాన్న గారు ధారపోసిన కట్నం అడుగుతానని కంగారు పడకండి.వేసిన ముష్టి చేసిన దానం తిరిగి తీసుకునేంత అల్పురాలిని కాదు. అయితే వెళ్ళేముందు చిన్న మాట ..చిన్న సలహా ..వింటే వినండి లేదా మర్చిపోండి. మీకు విడాకులుయెప్పుడు కావాలంటే అప్పుడు రండి.సంతకం పెట్టేస్తాను. పునర్వివాహం చేసుకోండి.కాని కన్య ను కాదు. రేపు ఆ అమ్మాయికీ నాలాగే అమ్మాయే పుడితే మళ్ళీ యిదే క్లైమక్స్ . యెంత అద్భుతమైన క్లైమక్స్ అయినా రెండోసారి బోరింగ్. అందునా యిలాంటి క్లైమాక్స్ అయితే పరమ నీచంగా వుంటుంది.అందుకని అబ్బాయిని కని భర్తను కోల్పోయిన ఓ

అమ్మాయిని చేసుకొని అబ్బాయికి తండ్రిని అనిపించుకోండి.మీ జీవితాశయం నెరవేరుతుంది..ఓ అభాగ్యు రాలికి అండ దొరుకుతుంది. యెందుకు చెపుతున్నానంటే మీరు మీ జీవితంలో అబ్బాయికి తండ్రి కాలేరు కాబట్టి.అదిగో మా వాళ్ళు వచ్చేసారు . సాయంత్రం నాలుగు గంటలకే వచ్చి నా సామాను సర్దుకొని "నా" సారీ మీ యింటి వెనుక వరండాలో పెట్టించాను.ఇక సెలవు భర్త గారూ !

సారీ మాజీ భర్త గారూ.!

హుందాగా బయటికి అడుగులేసిబది ..లాయర్ అపూర్వ.

********

"అరే మోహన్ ! నేన్రా డాక్టర్ సందీప్ ని .ఎలావున్నావ్ ! ఒన్నియర్ తెర్వాత నిన్ననే స్టేట్స్ నుంచి వచ్చాను. రేపు మా హాస్పిటల్ యానివర్సరీ.ఫంక్షన్ వుంది. సాయంత్రం నువ్వు నీ లాయర్ భార్య తో రావాలి.అన్నట్లు మీ వంశోద్ధారకుడిని మాత్రం మర్చి పోకు. అన్నట్లు ఏమి పేరు పెట్టావు. త్వరలో సెకండ్ బర్త్ డే వచ్చేస్తుంది కదూ? నేను తప్పకుండా వస్తాను. బై రా మోహన్ ."

*******

"రండి ! మీరు వస్తారని ఒన్నియర్ నుండి యెదురు చూస్తున్న ఆ రోజునే మూచువల్ అగ్రీ మెంట్ డివోర్స్ పేపర్ మీద సైన్ చేసి ఆఫీసులో ఫైల్ లో పెట్టి ఉంచాను.వన్ మినిట్."

"నేను దానికోసం రాలేదు."

"ఓ సారీ ఇన్విటేషన్ యివ్వడానికొచ్చారా?కంగ్రాట్స్ ."

“అపూర్వా! నన్ను యెందుకు మోసం చేసావు?యెందుకు అబద్ధం చెప్పావు? డాక్టర్ సందీప్ ఫోన్ చేసాడు. ఆరోజున నీకు పుట్టబోయే బిడ్డ అబ్బాయని చెప్పాడా లేదా ?మరి అమ్మాయని నాకు యెందుకు చెప్పావు?”

“ఓ అదా? అవును ...డాక్టర్ అబ్బాయనే చెప్పారు. అన్ని టెస్ట్ లూ వంద శాతం కరెక్ట్ కావాలన్న రూలేమీ లేదుగా? రేపు పొరపాటున అమ్మాయి పుడితే ? పరిస్థితి ఏమిటి ? పుట్టిన బిడ్డను పురిటిలోనే చంపేసి..మీ పురుష అహంకారాన్ని చూపించుకునే వారు కదా ? ఆ భయంతోనే అలా చెప్పాను.అందుకే మీకు దూరంగా వచ్చేసాను. యిప్పుడు డాక్టర్ చెప్పిన టెస్ట్ రిపోర్ట్ విని ఎందుకు నన్ను మోసం చేసావు అని అడగడానికి వచ్చారన్న మాట సెహభాష్!”

“అపూర్వా ! అయిపోయిందేదో అయిపోయింది. యిప్పుడు గతాన్ని తవ్వుకోవడం అవసరమంటావా? తప్పు చేయక పోయినా నేనే సారీ చెపుతున్నాను. నాతో వచ్చేయ్ .”

“వెరీ గుడ్ చేంజ్ ..తప్పు చేయ లేదు .అయినా సారీ చెపు తున్నానని మీకు మీరే కాండక్ట్ సర్టిఫికెట్ యిచ్చేసుకుని మీ వీపు మీరే చరిచేసుకుంటున్నారు. మీరన్నట్లు గతం తవ్వుకోవడం వేస్ట్. ఐ టూ అగ్రీ .ముష్టి ఐదుసంవత్సరాల గతం. మరి భవిష్యత్తు?అరవై డెబ్బై సంవత్సరాలు.యిప్పుడు తమరు వచ్చింది నాకోసం కాదు వంశోద్ధారకుడవుతాడని ఓ సారీ ప్లస్ అవుతాడని నమ్ముతున్న అబ్బాయికోసం? యామై కరెక్ట్? మరి రేపు అమ్మాయి నా కడుపున పడితే ? భ్రూణహత్య?నేనీ హత్య చేయలేను.నన్ను మన్నించి నన్ను వదిలేయండి.”

చేతులెత్తి దండం పెట్టింది అపూర్వ.

“మరీ అంత దారుణంగా యెందుకు ఆలోచిస్తావు? రేపు నీకు అమ్మాయి పుట్టినా నాకు సంతోషమే.”

“పుడితే సంతోషం ..అసలు పుట్టనిస్తేకదా? హాస్పిటల్లో పుట్టిన బిడ్డలు అమ్మ ఒడిలోనుండే మాయమైపోతున్నారు. అమ్మాయిలు నర్సుల మాయతో అబ్బాయిలైపోతున్నారు. రేపు నా కూతురిని మాయ చేయడం మీకో లెక్కా?”

“మరీ యింత దారుణంగా మాట్లాడుతావనుకోలేదు.” మోహన్ ఆవేశ పడిపోయాడు.

“మరి ఏమనుకున్నారు? బిస్కట్ చూపిస్తే తోక వూపుకుంటు వచ్చే కుక్క పిల్లలా వచ్చేస్తాననుకున్నారా? వ్యక్తిత్వం చచ్చిన

తల్లిననుకున్నారా ?నా బిడ్డ జీవితం లో స్వంత బిడ్డల్ని చంపుకునే కిరాతక మనస్తత్వమున్న నీలాంటి నీచుల నీడ కూడా పడడానికి నేను అంగీకరించను. రేపు నా బిడ్డ మీ కుళ్ళిపోయిన చెత్త భావాలతో పెరిగి మీ లాగే అమ్మాయిలను చంపుకునే మృగాడుగా మారితే వాడి మూలంగా మరో మగువ జీవితం కూడా యిలాగే నా జీవితం లానే అయిపోతుంది కదా ?ఆ పాపం నేను మూట కట్టుకోలేను.

అమ్మాయిల్ని కంటున్న భార్యలు కూడా అమ్మాయిలే కనుక వాళ్ళు చీరలో నగలో అడిగితే వాళ్ళను కూడా మైనస్ క్యాటగిరీ లో లెక్కించి చంపేయ రన్న భరోసా వుందా? అయినా రాక్షస మనస్తత్వ మున్న కంసుడి వారసులు మీరు. పసి పాపల ప్రాణాలు తీసే శిశు హంతకులను ఉరికంబం ఎక్కించాలి . అమ్మకీ అమ్మాయికీ ఒక్క అక్షరమే తేడా. నిన్ను కన్నతల్లి అమ్మాయే .అమ్మాయిని చంపుకుంటే అమ్మను హత్య చేసినట్లే ..పఒదులకు పన్నీరు పరమ అసహ్యంగా వుంటుంది. కంపుకొట్టే మురుగే ...మీలాంటి పందులకు ఇంపు ..ఇంకా అర్ధం కాలేదా?

మీకు వచ్చిన దారి గుర్తుఒటే యెలాంటి గొడవా ఉండదు.

నేను చూపిస్తే మాత్రం కిడ్నాప్ కేస్ లో అరెస్ట్ చేయబడి పోలీస్ లాటీ దెబ్బలు తిని స్టేషన్ సెల్ చువ్వలు ఇంచక్కా లెక్కబెట్టుకోవచ్చు బిల్డర్ గారూ! ఊహించు కోఒడి.

లాయర్ని కాబట్టి సలహా నాది..క్లైంట్ కాబట్టి ఛాయిస్ మీది మై డియర్ మాజీ హస్బెండ్. “

మరో మాటకు తావు లేకుండా మాయమైపోయాడు శిశు హంతకునిగా మారాలనుకున్న మో..హ..న్..దేభ్య ముఖఒతో.

“యింత నిక్రుష్టుడా నా మాజీ ..వీడితోనా తను యింతకాలం కాపురం చేసింది? ” విరక్తిగా నవ్వుకుంది లాయర్ అపూర్వ.




అమ్మాయిని అత్తారింటికి పంపి ,అప్పగింతలు చేయాల్సిన సమయం రానే వచ్చింది.ఇంకో పది నిమిషాల్లో ఆ తంతు ప్రారంభం కానుంది.సుజాతమ్మ మనసులో ఎన్నో ఆలోచనలు సుళ్ళు తిరిగాయి. చిన్నపుడు , స్కూలుకి దిగబెడితే ,నేను విండో దగ్గర కూర్చుంటాను.

నువ్వు నాకు కనబడాలి మమ్మీ . స్కూలు అయిపోయాక ఇద్దరం కలిసి ఇంటికెళ్లిపోదాం. అలా అయితేనే నేను స్కూలుకు వెళతా అని మారాం చేసే అమ్మాయి. కాలేజికి కూడా తల్లిని స్కూటీపై డ్రాప్ చేయమని గారం పోయే అమ్మాయి. తనకి ఏం కావాలన్నా, తల్లి కొంగుని చూపుడు వేలుకి చుట్టుకుంటూ గారం పోతూ అడిగే అమ్మాయి, ఇప్పటి నుండి అమ్మ లేకుండా ఎలా ఉండగలదు అనే ఆలోచన ఒక వైపు వేదిస్తుండగానే ,ఇందాక ఆ డిటెక్టివ్ ఆఫీసు నుండి వచ్చిన ఫోన్ కాల్ ఆమె మనసుని మరింత ఆందోళన పెట్టింది. కాబోయే అల్లుడు ఎలాంటివాడు ,అతని కుటుంబం ఎలాంటిది అని మామూలు ఎంక్వయిరీలు చేసే కంటే ఒక ప్రొఫిషినల్ డిటెక్టివ్ ఏజెన్సీ వారికి ఇస్తే పక్కా సమాచారం ఇస్తారు.అమ్మాయి గురించి భవిష్యత్తులో బెంగపడే అవకాశం ఉండదని భావించింది. అందుకే ఆమె ఎవరికీ తెలియకుండా డిటెక్టివ్ ఏజెన్సీని ఆశ్రయించింది. అలానే ఆ డిటెక్టివ్ ఏజెన్సీ వారు, అబ్బాయి,వాళ్ళ తల్లి దండ్రులు మంచి వారనీ ,వారిది మంచి కుటుంబం అని రిపోర్టు ఇచ్చారు. దాంతో ఆమె, పెళ్లి దూం ,దాం అని చేసేసింది. కానీ ఇలా ఇప్పుడు ఈ అప్పగింతల సమయంలో మళ్ళీ ఆ డిటెక్టివ్ ఏజెన్సీ వాళ్ళు ఫోన్ చేసి చెప్పిన ఓ విషయం ఆమె సంతోషాన్ని తల క్రిందులు చేసింది.

ఆ ఫోన్ కాల్ సారాంశం ఏంటంటే , పెళ్లి కొడుకు, ఓ రెండు సంవత్సరాల క్రితం, మూడు నెలలు మానసిక ఆసుపత్రిలో పేషెంట్ గా ఉండి ట్రీట్ మెంట్ తీసుకున్నాడట . ఆలస్యంగా చెప్పినందుకు క్షమించమంటూనే చెప్పారు. ఆ మాటలు విన్న ఆమె గుండె తల్లడిల్లిపోయింది. మూడు నెలలు మానసిక ఆసుపత్రిలో ఎందుకుంటారు.? ప్రేమ వికటించి మతిస్తిమితం తప్పడం లాంటిదేమైనా జరిగుంటుందా. అది మళ్ళీ భావిష్యత్తులో వస్తే?. కానీ ఇప్పుడు ఏం చేయాలి.అబ్బాయి ప్రస్తుతం లక్షణంగానే కనిపిస్తున్నాడు. ఇల్లంతా నవ్వులు ,సంతోషంతో పండుగలా ఉంది.కానీ నా పరువు కోసం అమ్మాయిని బరువనుకోలేను. తన జీవితాన్ని తాకట్టు పెట్టలేను అనుకుంటూ కూతురు శరణ్యని తన బెడ్రూంకి రమ్మనమని పనమ్మాయితో కబురుపెట్టింది. ఆమె ఆలోచిస్తున్నపుడే, అమ్మా ఎలా ఉంది నా చీర . నేనే కట్టుకున్నాను. చెప్పింది తల్లికి ఎదురుగా నిలబడి. కూతురిని కళ్ళనిండుగా చూస్తూ,నీకెంట్రా .నువ్వు నా బంగారం. లక్ష్మి దేవిల ఉన్నావు. అందామే తలపై చేయి వేస్తూ.

తల్లి కళ్ళలో బాధని, భారాన్ని అర్ధం చేసుకున్నట్టుగా , ఆమెని వాటేసుకుంటూ, ఏమైందమ్మా ? మనం తల్లి ,కూతుళ్లలా కాక ఫ్రెండ్సులా ఉంటాం కదా మరి. చెప్పమ్మ అడిగింది తల్లి కళ్లలోకి పరిశీలనగా చూస్తూ. చెప్తాను. కానీ నువ్వు గాబరా పడకూడదు. నీ నిర్ణయం స్పష్టంగా చెప్పాలి. సరేనా అడిగింది తల్లి, గడ్డం పట్టుకుని. అలాగే అమ్మా.చెప్పింది శరణ్య.

ఆమె , కొంచెం భారంగానే జరిగినదంతా చెప్పి, కళ్ళు తుడుచుకుందామే.

ఆ మాటలు విన్న శరణ్య, ఓ క్షణం తల్లి వంక సూటిగా చూసి,ఆమె కన్నీరు తుడిచి,చిన్నగా నవ్వుతూ, అదా నీ భయం. ఈ విషయం అయితే నాకు ఎప్పుడో తెలుసు. మా నిచ్చిత్తార్థం తర్వాత , ఓ సారి ఆయన ,నేను గుళ్ళో కలిసినపుడు ,ఈ విషయం చెప్పారు.

అవునా !ఏమని చెప్పాడబ్బాయి.మరి తెల్సి కూడా ఈ సంబంధం ఎందుకు ఒప్పుకున్నట్టు ?కనీసం నాకు కూడా తెలియకుండా ఈ విషయాన్ని ఎందుకోసం దాచినట్టు.అని ఆమె ఆవేశంగా, ఆవేదనగా మరో మాట అనేలోపు –

అమ్మా ,నీతో ఇదే ఇబ్బంది .ఏదీ పూర్తిగా వినవు కదా.అసలే నీకు రక్తపోటు. అసలు జరిగిందేవిటంటే ,ఆయన పి.జి చదువుతున్నపుడు ,సినిమాలపై మోజులో ఓ సారి అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేస్తున్న అతని ఫ్రెండ్ ఒక సినిమాలో అవకాశం ఉంది రమ్మని పిలిస్తే ,ఇంట్లో చెప్పా పెట్టకుండా హైదరాబాద్ వెళ్లారట.కానీ దురదృష్టం ఏమిటంటే ,అలా కష్టపడి వెళ్ళి నటించిన ఆ సినిమా రిలిస్ కాలేదట.తర్వాత ఆ హైదరాబాద్లో ఉండలేక ,చేతిలో డబ్బుల్లేక తిరిగి ఇంటికి వచ్చేశారట. కానీ ఆయన పి.జి పరీక్షలు రాయడానికి గాను ఓ మూడు నెలలు అటెండెన్సు షార్టేజి వచ్చిందట. దాంతో ఆ సంవత్సరం అలా వృధాగా పోకూడదని ,వాళ్ళ నాన్నగారికి తెల్సిన ఓ సైకియాట్రిస్టు డాక్టర్ ఉంటే ,ఆ మూడు నెలలకీ ఒక మెడికల్ సర్టిఫికేట్ సృష్టించారట .ఏ ఫిజిషియనో ,అర్థోపెడిక్ డాక్టర్ సర్టిఫికేట్టో సబ్ మిట్ చేస్తే, ఎక్సరేలో ,రిపోర్ట్ లో అడిగితే ఇబ్బందని , డిప్రెషన్ అని ,కౌన్సిల్లింగ్ తీసుకున్నారని సర్టిఫికేట్ సబ్ మిట్ చేసి పి,జి పరీక్షలు రాసి ఆ సంవత్సరం వృదాగా పోకుండా కాపాడుకున్నారట. అది అసలు సంగతి. కనుక నువ్వు దిగులుని నీ గుండె గదుల్లోంచి ఖాళీ చేయించి ,అందులో సంతోషాన్ని నింపు .సరేనా.అంటూ శరణ్య

హాయిగా నవ్వుతూ చెప్పడంతో ,సుజాతమ్మగారు కూడా నిదానంగా ఊపిరి పీల్చుకున్నారు. కానీ ,శరణ్య ఓ కథా రచయిత్రి అనే విషయం అప్పుడు సుజాతమ్మ గారికి గుర్తు రాలేదు మరి.ఇంతలో ఎవరో శరణ్యా అని పిలవడంతో ,వస్తున్నా అంటూ తల్లిని ముద్దాడి అక్కడ్నుండి కదిలిందామె. అడుగులు ముందుకు వేస్తున్నా ,ఆమె ఆలోచనలు మాత్రం వెనక్కి వెళ్లసాగాయి. ఆరోజు అమ్మ పుట్టినరోజు.అది జరుపుకోవడానికి ఆ స్థాయి వ్యక్తులు ఫైవ్ స్టార్ హోటెల్సు కి పరుగులు పెడతారు.కానీ అమ్మ మాత్రం అనాధ శరణాలయాల్లోనే పిల్లల మధ్య జరుపుకునేది .అలా ఓ శరణాలయంలో నన్ను చూసింది. అప్పుడు నా వయసు నాలుగేళ్ళు.ఈ పాప భలే ముద్దుగా ఉందే అంటూ నా దగ్గరకి రాబోతుండగా ,అక్కడ ఓ ఆయా ,అమ్మగారూ ఆ పాప స్నానం చేయలేదు. శుభ్రంగా ఉండదు అని చెప్తుండగానే, షటప్ అని ఆ ఆయా వైపు ఉరిమి చూసి,నన్ను అలానే ఎత్తుకుంది, నెత్తిన పెట్టుకుంది ,కూతురంది. ఆమె భర్త వద్దన్నా నన్నే కావాలనుకుంది. టెస్టు ట్యూబు బేబీ అన్నా వద్దంది. ఆమె భర్త పోయాక నన్నే ప్రపంచం అనుకుంది. ఓ పక్క బిజినెస్ లావాదేవీలు చూసుకుంటూనే ,మరో పక్క నన్ను కంటికి రెప్పలా చూస్తూ పెంచి పెద్ద చేసింది.నా సంతోషమే తన సంతోషం అనుకునేది అమ్మ.అలాంటి అమ్మ నిర్ణయం ,నా విషయంలో తప్పు అయిందని ఆమె బాధ పడకూడదు. ఆమె తట్టుకోలేదు.అందుకే మా అమ్మ ఏం చేసినా అది నాకు బంగారు బాట అవుతుందని ఆమె భావించాలే కానీ బాధ పడకూడదు.అందుకే నేను ఈ కట్టు కథ చెప్పాను.ఇది కూడా నా మంచికే దారితీయగలదని నా నమ్మకం.ఎందుకంటే మా అమ్మకీ , ఆమె నిర్ణయానికీ ఓటమి లేదు.కారణం, ఆమె మంచి మనసు. మంచి మనసున్న మనుషులకి అంతా మంచే జరుగుతుంది .నా ఆలోచన తప్పో కాదో నాకు తెలిదు .కానీ ,మా అమ్మ చల్లని మనసు ,ఆమె దీవెనలూ ఉన్నంత వరకు నా జీవితం పచ్చగా ఉంటుందనేది నా నమ్మకం. అనుకుంది శరణ్య మనసులో.

తర్వాత కొద్దిసేపటికే అప్పగింతలూ అవీ పూర్తయ్యాయి. భర్తతో కారులో బయలుదేరింది శరణ్య.కారు వెళ్తూ,వెళ్తూ రైల్వే క్రాసింగ్ వద్ద ఆగింది.భర్త మధు, శరణ్య చేయి పట్టుకుని ,ఇలాంటి రైల్వే క్రాస్సింగ్ వద్దే ఓ సారి సూసైడ్ చూసి బాగా భయపడిపోయాను. కొంచెం డిప్రెషన్ లోకి వెళ్లిపోయాను.దాంతో ఓ మూడు రోజులు హాస్పిటల్ లో ఇన్పేషెంట్ గా ఉన్నాను. అయితే ఇక్కడ జోక్ ఏవిటంటే ,నాతో పాటు అదే రోజు ఇంకో పేషెంట్, మూడు నెలల తరవాత డిశ్చార్జు అయ్యాడు.వాడి పేరు కూడా మధూనే . దాంతో వాడు మూడు రోజులు ఉన్నట్టూ, నేను మూడు నెలలు ఉన్నట్టూ డిశ్చార్జింగ్ ఫామ్ లో తప్పుగా రాశారు.ఇంకా నయం, బిల్ కూడా మూడు నెలలకి వేయలేదు .అని అతను చెప్తున్నా శరణ్య యాంత్రికంగా వింటోంది.ఇప్పుడు ఆమె మనసంతా తల్లి గురించే ఆలోచిస్తోంది.నా పెళ్లి గురించి అమ్మ ఎన్నో కలలు కంది .కానీ నా పెళ్లి చేసి తను ఒంటరైపోయింది.అంత పెద్ద ఇంట్లో అమ్మ ఒక్కతే ,అంటూ బోరున ఏడ్చేసింది .ఆమెని అర్ధం చేసుకున్నవాడిలా ,డోంట్ వర్రీ.నాకర్ధమయింది.అత్తయగారు కూడా ఓ వారం రోజుల్లో మనం ఉండబోయే ఫ్లాట్ కి ఎదురు ఫ్లాట్ లోనే దిగి ఉండబోతున్నారు.నేనే ఒప్పించాను .నిన్ను సర్ ప్రైస్ చేద్దామనుకున్నాను.కానీ ఇలా చెప్పాల్సి వచ్చింది. అని మధు చెప్తుండగానే శరణ్య మనసు నిశ్చలమైన నదిలా ప్రశాంతంగా మారింది. కొద్ది సేపటి క్రితం మధు చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయామెకి. అవును,నాకు తెలుసు అమ్మ ఓడిపోదని .అని మనసులో అనుకుంటూ, మధుని గట్టిగా వాటేసుకుంది.గేటు తెరుచుకుంది.కారు నెమ్మదిగా ముందుకు కదిలింది.




“సార్ మేనేజర్ గారు పిలుస్తున్నారు మిమ్మల్ని”.

సీరియస్ గా పనిచేస్తునట్టు నటిస్తు ఒక చేత్తో కంప్యూటర్ కీ బోర్డు ఇంకో చేత్తో కొత్తగా కొన్న ఫోన్ లో ఫేస్ బుక్, వాట్స్ అప్ అప్ డేట్స్ చూసుకుంటున్న నాకు ఆఫీస్ బాయ్ పిలుపు పిడుగు పడినట్టుగా అనిపించింది.

అసలే పిడుగు ఫీలింగ్ లో ఉన్న నేను నా కొలిగ్స్ చూస్తున్న చూపులకి తుఫాన్ లో చిక్కుకున్నట్టు వణికిపోయాను. పిలిచింది మేనేజరే గా అని మీకు అనిపించవచ్చు కాని ఆ మేనేజర్ చండశాసనుడు అందునా చాదస్తపు చండశాసనుడు ఐతే పరిస్తితి ఎంత దారుణమో అలాంటి చాదస్తపు చండశాసనుడు ఉన్న మీలో చాలా మందికి అనుభవమే అనుకుంటున్నా.

మా మేనేజర్ ఎంత చాదస్తపు చండశాసనుడు అంటే కొలిగ్ రమేష్ కడుపు నొప్పని శెలవు పెట్టేడు. నిజంగా కడుపు నొప్పి కాక పోయినా . మరుసటి రోజు రమేష్ ని కడుపు నొప్పికి వాడినా టాబ్లెట్ ని తీసుకురమ్మనాడు. మావాడు చాదస్తపు చండశాసనుడు ని సరిగ్గా అంచనా వెయ్యలేక ఏదో టాబ్లెట్స్ తెచ్చి చూపించాడు. మా చాదస్తపు చండశాసనుడు ఆ టాబ్లెట్స్ కడుపునొప్పివి కాదని తలనొప్పి టాబ్లెట్స్ అని ల్యాబ్ రిపోర్ట్స్ తో సహా నిరూపించి అబద్ధం చెప్పి శెలవు

తీసుకున్న రమేష్ కి సిక్ లీవ్ తో పాటు ఇంకో రెండు లీవ్స్ కలిపే సరికి మా రమేష్ కి మలేరియా వచ్చినా ఆఫీస్ కి రావడం మానలేదు. అప్పటి నుండి శెలవు అడగడానికి ఎంతో ఆలోచన చెయ్యాల్సి వచ్చేది మాకు.

మాచాదస్తపు చండశాసనుడు మేనేజర్ ఎవరైనా తప్పు చేస్తే వెంటనే కాకుండా మరుసటి రోజు ఉదయం తన కేబిన్ కి పిలిపించుకొని క్లాసు పీకుతాడు. అప్పుడే చెప్తే త్వరగా మర్చిపోతారని అదే మరుసటి రోజు ఉదయం ఐతే బాగా గుర్తుంచుకుంటారని ఆయన విచిత్రమైన ఫీలింగ్.

ఆయన కేబిన్ లోకి వెళ్ళి రావడమంటే బోను లోకి వెళ్లినట్లే. అక్కడ పులి చంపి తింటుంది. ఇక్కడ అవమాన భారంతో చచ్చేలా ఈయన తింటాడు. స్క్రాచ్ చేస్తే గిఫ్ట్ కంపల్సరి లాగ ఉదయం పిలుపు వచ్చిన వాళ్ళకి పనిష్ మెంట్ కంపల్సరి. అలా జూనియర్స్ కి పనిష్ మెంట్స్ ఇస్తూ కంపెని కి ఎంత మిగులుస్తున్నాడో ఎప్పటికప్పుడు మేనేజ్ మెంట్ కి రిపోర్ట్స్ చేస్తూ పేరు తెచ్చుకుంటాడని ఆఫీస్ లో టాక్.

“మేనేజర్ గారు త్వరగా రమ్మంటున్నారు సార్ మిమ్మల్ని.”

మళ్ళీ వచ్చి పిలిచిన ఆఫీస్ బాయ్ పిలుపు ఈ సారి పిడుగులతో పాటు మెరుపుల్ని తీసువచ్చినట్టు అనిపించింది నాకు. ఇంకా లేట్ చేస్తే ఎక్కడ సునామీ వస్తుందో అని భయంతో నా ఇష్ట దైవాన్ని తలుచుకుంటూ కేబిన్ కి బయలుదేరాను.

నేను కేబిన్ చేరే సరికి ఎవరితోనో ఫోన్ లో మాట్లాడుతూ ఉన్నాడు మా చాదస్తపు చండశాసనుడు . నన్ను చూసి ఫైవ్ మినిట్స్ వెయిట్ చెయ్యమన్నట్టుగా సైగా చేసాడు. నేను పర్లేదు సార్ అని నవ్వుతు సైగా చేసి కేబిన్ బయట నుంచున్నాను.

ఫోన్ మాట్లాడుతూ నన్ను చూస్తున్నప్పుడు నేను నవ్వుతు ఉన్నాను కాని భయం వల్ల పాదాలు కుడా చెమట పట్టి చల్లగా అయ్యాయి. సీనియర్ గా ఒక మోస్తారు కంపెని లో అనుభవం గడించి జూనియర్ మేనేజర్ గా కొత్త యం.యన్.సి లో జాయిన్ ఐన నేను ఇంత తొందరగా పులి బోను లోకి అదే మేనేజర్ కేబిన్ కి ఉదయం వెళ్ళడం చాల అవమానంగా ఉంది నాకు.ఇప్పటి వరకు ఏ తప్పు చెయ్యలేదు నేను. మరి ఎందుకు పిలిచాడో ఏంటో. తల పైకెత్తి చూసినా నాకు కార్పోరేట్ గణపతి పెయింటింగ్ నన్ను చూస్తూ నవ్వుతున్నట్టు అనిపించింది. నాకు తెలియకుండానే కార్పోరేట్ గణపతి తో మాట్లాడసాగాను.

“ఏంటి దేవుడా ఇలా చేసేవు. నెట్ లో వెతికిమరి నీ స్తోత్రాలు చదువుతున్నానే, ఫేస్ బుక్, వాట్స్ అప్ లో ఎవరైనా నీ ఫోటో

10 మందికి షేర్ చెయ్యమంటే 11 మందికి షేర్ చేస్తున్నానే,      రోజు నైవేద్యం లోకి అందరిలా పటికబెల్లం కాకుండా ,బాదంపప్పు, పిస్తాపప్పు పెడుతున్నానే. ప్యూరిట్ వాటర్ తోటే ప్రసాదం తయారు చెయ్యినానన్నే మరి అలాంటి నా మీదా నీ కన్ను ఎలా తప్పింది దేవుడా? ఏ పనిష్మెంట్ లేకుండా నేను ఇక్కడ నుంచి వెళితే నీ ఫోటో 50 మందికి పోస్ట్ చేసి ఆ 50 మందిని ఇంకో 50 మందికి షేర్ చెయ్యమని ఫేస్ బుక్, వాట్స్ అప్ లో రిక్వెస్ట్      చేస్తానని" మొక్కుకున్నాను.

ఇంతలోనే ఆయన ఫోన్ పెట్టయడంతో "మే ఐ కమిన్ సార్" అంటు కాబిన్ లోకి అడుగుపెట్టాను.

"ఎస్..కమిన్ మిస్టర్ సుధాకర్, టేక్ యువర్ సీట్.". పైకి నవ్వుతూ అంటున్నా మా మేనేజర్ చత్వారం కళ్ళద్దాల చాటున కళ్ళలో బావం మనసులో మర్మం అర్ధం కావడం లేదు నాకు.

"థాంక్స్ సార్. పర్లేదండి పిలిచారు" నుంచోనే ఉన్నాను నేను."ఏం లేదు..మీ చిన్న      మామగారి సంవత్సరికం ఎలా జరిగింది.?" కంప్యూటర్

వైపు చూస్తూనే

"ఏవరు .ఏవరి చిన్న      మామగారు సార్.? తడబడుతు.

"అదేనయ్య      మీ చిన్న మామగారి సంవత్సరికం అని రెండు రోజుల క్రితం లీవ్ తీసుకున్నావు కదా"

అవునుకదా మర్చిపోయాను నేను. రెండు రోజుల క్రితం నేను చిన్న మామగారి సంవత్సరికం      అని శెలవు తీసుకున్నాను. అలా చెప్పడానికి ఒక కారణం ఉంది. కాని దాని వల్ల ఏవరికి ప్రాబ్లెం లేదే. అయినా      ఇప్పుడు ఆ ఫంక్షన్ తో ఏం పనొచ్చింది? నా అనుమానాల్ని ముఖం పైకి కనిపించకుండా నవ్వుతూనే..

"బానే జరిగింది సార్. పాపం చాల మంచి వారండి. ఎవరికి కష్టమొచ్చిన్న ముందుండే వారు సార్". అసలు లేని మనిషి గురించి ఎలా చెప్పాలో , ఏం చెప్పాలో      అర్ధం కాక.

“అలాగా.. అవును ఫంక్షన్ ఎక్కడ జరిగింది?”.       ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ పోజ్ లో మేనేజర్.

“ఎక్కడంటే.. ఎక్కడంటే వాళ్ళ ఇంటి దగ్గరే సార్”. భగవంతుడా ఇంకా ఎన్ని అబద్దాలు చెప్పాలో ఇవ్వాళ అని మనసులో అనుకుంటూ

చెప్పాను.

“అలాగా ఇల్లు ఎక్కడా?” .మళ్ళీ కంప్యూటర్ వైపు చూస్తూ.

ఇదేంటి దేవుడా ఇవాళ ఇలా బుక్ చేసావు నన్ను లేని అడ్రస్ ఎలా చెప్పాలి అని మనసులో నే అనుకుంటూ అది.అది. అని ఏదో చెప్పబోతుంటే ఆయనే..వు.. ఫీలింగ్ ఎంజాయింగ్ అని ట్యాగ్ కుడా చేసావు. పైగా మన ఆఫీస్      డ్రెస్ లో ఉన్నావు.కామెంట్స్ కుడా బాగా వచ్చాయి”. అంటు మోనిటర్ ని నా వైపు తిప్పి చూపించారు.

ఇలా దొరికిపోయాను ఏన్టి దేవుడా. ఆ రోజు మా పిల్లలకి సర్ ప్రైజ్ గా ఉంటుందని గుడికని చెప్పి నెహ్రు జూ కి తీసుకువెళ్ళాను. ఆఫీస్      డ్రెస్ లో ఉండడంతో మా వాళ్ళకి అనుమానం రాలేదు. జూ కి తీసుకువెళ్ళేసరికి      శ్రీమతి, పిల్లలు చాల సర్ ప్రైజ్ అయ్యారు. చాల బాగా ఎంజాయ్ కుడా చేసారు. ఆఫీసులో మాత్రం      చిన్న      మామగారి సంవత్సరికం అని చెప్పి శెలవు తీసుకున్నాను. నా      సంతోషం అందరితో పంచుకుందామని పిక్ ఫేస్ బుక్ లో పెట్టాను. కాని అదే పిక్ నన్ను ఇలా దోషి గా చేస్తుందని అనుకోలేదు.

కాని ఈ విషయంలో అంతగా ఆబ్జెక్ట్ చెయ్యడానికి ఏముంది? బహుశా నేను అబద్ధం చెప్పినందుకా లేకా డ్రెస్ కోడ్ పాటించనందుకా? నా ఆలోచనలలో నేను ఉన్నాను.

“వాట్ మిస్టర్ సుధాకర్ ఏంటి నువ్వు చేసిన పని. లీవ్ కావాలంటే అబద్ధం చెప్పడం, ఆఫీస్      డ్రెస్ లో హాలిడే ని ఎంజాయ్ చెయ్యడం. వాట్ ఇస్ థిస్ నాన్సెన్స్. నీ లెవెల్ కి చెయ్యదగ్గ పనులేనా ఇవి? ఏవరైన నోటీస్ చేస్తే కంపెని పరువేం కావాలి? ఆ కామెంట్స్ చూసావా? ఎవరు రేస్పాన్స్ వహిస్తారు? ఆగకుండా ఉపన్యాసం సాగిపోతుంది.

“అది కాదు సార్. అది నా వ్యక్తిగతం..ఐనా కామెంట్స్ పాజిటివ్ గానే ఉన్నాయి కదా సార్”..వాక్ ప్రవాహానికి అడ్డు పడుతూ

అన్నాను,

“నో మోర్ వర్డ్స్ సుధాకర్. నీకు వచ్చిన కామెంట్స్ చూసావా ? సూపర్ కంపెని. కూల్ కంపెనీ. . అందుకు మళ్ళీ నీ రిప్లై. థాంక్స్ టు గాడ్ ఫర్ థిస్ కంపెనీ అవి నీకు వచ్చిన కామెంట్స్ కాదు కంపెని కి వచ్చిన కామెంట్స్ లా ఉన్నాయి. ఎవరైనా పై వాళ్ళు చుస్తే ఏమనుకుంటారు. నీకు లీవ్ ఇచ్చినందుకు నన్ను అంటారు”. కోపం బాధ కలిపినా ఫీలింగ్ తో . నేను చేసిన పని వల్ల నిజంగా నా జాబ్ ఆయన జాబ్ కుడా డేంజర్ లో పడ్డాయేమో అన్నట్టుగా ఉంది ఆయన వాలకం చూస్తుంటే. నా ఫీలింగ్ కుడా ఇంచుమించు అదే.

“నువ్వు చేసిన పనికి పనిష్ మెంట్ ఏమిటో తెలుసా సుధాకర్. అని తన నిర్ణయం చెప్పేలోపు ఆయన టేబుల్ మీద ఫోన్ రింగ్ అయింది. డిస్ ప్లే లో నెంబర్ చూసి ఒక సారిగా అటెన్షన్ పోజ్ లో కి మారిపోయాడు.

“హల్లో గుడ్ మార్నింగ్ సార్..నేనే సార్ మాట్లాడుతుంది. అవును సార్. సుధాకర్ నా సబర్డినేట్ సార్. నేనే లీవ్ ఇచ్చాను సార్. ఇక్కడే ఉన్నాడు సార్. ఎక్ష్ ప్లనేషన్ తీసుకుంటున్నాను సార్..

ఆయన మాట్లాడుతున్న తీరు చూస్తుంటే ఆ ఫోన్ హెడ్ ఆఫీస్ నుంచి అని అది నా గురించే అని అర్ధం అయింది. విషయం ఎక్కడి నుంచి ఎక్కడి కి పోతుందో అర్ధం కావడం లేదు నాకు. నిజంగా నేను తప్పు చేసిన ఫీలింగ్ వచ్చేసింది నాకు.

“ఏంటి సార్..ఇప్పుడే స్పీకర్ ఆన్ చేస్తున్నా సార్.” స్పీకర్ ఆన్ చేసి చైర్మెన్ గారు లైన్ లో అంటు అగ్ని గోళాల ఉన్న కళ్ళ తో చూస్తూ నా వైపుకి జరిపారు ఫోన్ ని.

“మిస్టర్ సుధాకర్ “గంభీరంగా వినిపించింది చైర్మెన్ గారి వాయిస్.

“ఎస్ సార్..నన్ను క్షమించండి సార్.. ఇంకెప్పుడు ఇలా చెయ్యను సార్”.. ప్రాదేయపడసాగాను చైర్మెన్ గారిని. నా కళ్ళలో సన్నటి నీటి పొర

“ఇట్స్ ఒకే సుధాకర్..నీకు వచ్చిన కామెంట్స్ చూసాను. మన కంపెనీ గురించి కామెంట్స్ అందుకు నీ రిప్లయ్స్ చూసి ఐ

అమ్ ఇంప్రెసేడ్. నీ లాగే అందరు కంపెని గురించి పాజిటివ్ గా సోషల్ మీడియా లో కామెంట్స్ చేస్తే మన బ్రాండ్ వేల్యూ పెరుగుతుంది.”

చైర్మెన్ గారి మాటలు నాకు చివరి నిమిషంలో ఉరిశిక్ష నుంచి తప్పించిన తీర్పు లా అనిపించింది.

“నౌ యు కెన్ గో టు యువర్ సీట్. మిస్టర్ రామం..ఈ ఇష్యూ ని ఇక్కడి తో వదిలేసి నేను అడిగిన రిపోర్ట్ త్వరగా పంపండి.” లైన్ కట్ అయింది.

నాకు చాల రిలీఫ్ గా అనిపించింది. కాని మా చాదస్తపు చండశాసనుడు ముఖం మాత్రం వేట మిస్ ఐన పులిలా గాండ్రిస్తూ ఉంది.

“సార్ షెల్ ఐ గో సార్”..నెమ్మది గా అడిగాను.

“ఊ.”. అదే గాండ్రిస్తున్న పులిలా.

“హమ్మయ్య” అనుకుంటూ బయటకు వచ్చి గబ గబ ఫోన్ లో ఫేస్ బుక్ ఓపెన్ చేశాను. ఎందుకంటే ఇందాక గణపతి కి మొక్కుకున్న మొక్కు తీర్చుకోవడానికి.




“సార్ మేనేజర్ గారు పిలుస్తున్నారు మిమ్మల్ని”.

సీరియస్ గా పనిచేస్తున్నట్టు నటిస్తు ఒక చేత్తో కంప్యూటర్ కీ బోర్డు ఇంకో చేత్తో కొత్తగా కొన్న ఫోన్ లో ఫేస్ బుక్, వాట్స్ అప్ అప్ డేట్స్ చూసుకుంటున్న నాకు ఆఫీస్ బాయ్ పిలుపు పిడుగు పడినట్టుగా అనిపించింది.

అసలే పిడుగు ఫీలింగ్ లో ఉన్న నేను నా కొలిగ్స్ చూస్తున్న చూపులకి తుఫాన్ లో చిక్కుకున్నట్టు వణికిపోయాను. పిలిచింది మేనేజరే గా అని మీకు అనిపించవచ్చు కాని ఆ మేనేజర్ చండశాసనుడు అందునా చాదస్తపు చండశాసనుడు ఐతే పరిస్తితి ఎంత దారుణమో అలాంటి చాదస్తపు చండశాసనుడు ఉన్న మీలో చాలా మందికి అనుభవమే అనుకుంటున్నా.

మా మేనేజర్ ఎంత చాదస్తపు చండశాసనుడు అంటే కొలిగ్ రమేష్ కడుపు నొప్పని శెలవు పెట్టేడు. నిజంగా కడుపు నొప్పి కాక పోయినా . మరుసటి రోజ రమేష్ ని కడుపు నొప్పికి వాడినా టాబ్లెట్ ని తీసుకురమ్మనాడు. మావాడు చాదస్తపు చండశాసనుడు ని సరిగ్గా అంచనా వెయ్యలేక ఏదో టాబ్లెట్స్ తెచ్చి చూపించాడు. మా చాదస్తపు చండశాసనుడు ఆ టాబ్లెట్స్ కడుపునొప్పివి కాదని తలనొప్పి టాబ్లెట్స్ అని ల్యాబ్ రిపోర్ట్స్ తో సహా నిరూపించి అబద్ధం చెప్పి శెలవు

తీసుకున్న రమేష్ కి సిక్ లీవ్ తో పాటు ఇంకో రెండు లీవ్స్ కలిపే సరికి మా రమేష్ కి మలేరియా వచ్చినా ఆఫీస్ కి రావడం మానలేదు. అప్పటి నుండి శెలవు అడగడానికి ఎంతో ఆలోచన చెయ్యాల్సి వచ్చేది మాకు.

మాచాదస్తపు చండశాసనుడు  మేనేజర్  ఎవరైనా తప్పు చేస్తే వెంటనే కాకుండా మరుసటి రోజు ఉదయం తన కేబిన్ కి పిలిపించుకొని క్లాసు పీకుతాడు. అప్పుడే చెప్తే త్వరగా మర్చిపోతారని అదే మరుసటి రోజు ఉదయం ఐతే బాగా గుర్తుంచుకుంటారని ఆయన విచిత్రమైన ఫీలింగ్.

ఆయన కేబిన్ లోకి వెళ్లి రావడమంటే  బోను లోకి వెళ్లినట్లే. అక్కడ  పులి చంపి తింటుంది. ఇక్కడ అవమాన భారంతో చచ్చేలా ఈయన తింటాడు. స్కాచ్ చేస్తే గిఫ్ట్ కంపల్సరి లాగ ఉదయం పిలుపు వచ్చిన వాళ్ళకి పనిష్ మెంట్ కంపల్సరి. అలా జూనియర్స్ కి పనిష్ మెంట్స్ ఇస్తూ కంపెని కి ఎంత మిగులుస్తున్నాడో ఎప్పటికప్పుడు మేనేజ్ మెంట్ కి రిపోర్ట్స్ చేస్తూ పేరు తెచ్చుకుంటాడని ఆఫీస్ లో టాక్.

“మేనేజర్ గారు త్వరగా రమ్మంటున్నారు సార్  మిమ్మల్ని.”

మళ్ళీ వచ్చి పిలిచిన ఆఫీస్ బాయ్ పిలుపు ఈ సారి పిడుగులతో పాటు మెరుపుల్ని తీసువచ్చినట్టు అనిపించింది నాకు. ఇంకా లేట్ చేస్తే ఎక్కడ సునామీ వస్తుందో అని భయంతో నా ఇష్ట దైవాన్ని తలుచుకుంటూ కేబిన్ కి బయలుదేరాను.

నేను కేబిన్ చేరే సరికి ఎవరితోనో ఫోన్ లో మాట్లాడుతూ ఉన్నాడు మా చాదస్తపు చండశాసనుడు . నన్ను చూసి ఫైవ్ మినిట్స్ వెయిట్ చెయ్యమన్నట్టుగా సైగా చేసాడు. నేను పర్లేదు సార్ అని నవ్వుతు  సైగా చేసి కేబిన్ బయట నుంచున్నాను.

ఫోన్ మాట్లాడుతూ నన్ను చూస్తున్నప్పుడు నేను నవ్వుతు ఉన్నాను కాని భయం వల్ల పాదాలు కుడా చెమట పట్టి చల్లగా అయ్యాయి. సీనియర్ గా ఒక మోస్తారు కంపెని లో అనుభవం గడించి జూనియర్ మేనేజర్ గా కొత్త యం.యన్.సి లో జాయిన్ ఐన నేను ఇంత  తొందరగా పులి బోను లోకి అదే మేనేజర్ కేబిన్ కి ఉదయం వెళ్ళడం చాల అవమానంగా ఉంది నాకు.ఇప్పటి వరకు ఏ తప్పు చెయ్యలేదు నేను. మరి ఎందుకు పిలిచాడో ఏంటో.  తల పైకెత్తి చూసినా నాకు కార్పోరేట్ గణపతి పెయింటింగ్ నన్ను చూస్తూ నవ్వుతున్నట్టు అనిపించింది. నాకు తెలియకుండానే కార్పోరేట్ గణపతి తో మాట్లాడసాగాను.

“ఏంటి దేవుడా ఇలా చేసేవు. నెట్ లో వెతికిమరి నీ  స్తోత్రాలు చదువుతున్నానే, ఫేస్ బుక్, వాట్స్ అప్ లో ఎవరైనా  నీ ఫోటో

10 మందికి షేర్ చెయ్యమంటే 11 మందికి షేర్ చేస్తున్నానే,      రోజు నైవేద్యం లోకి అందరిలా పటికబెల్లం కాకుండా ,బాదంపప్పు, పిస్తాపప్పు పెడుతున్నానే. ప్యూరిట్ వాటర్ తోటే ప్రసాదం తయారు చెయ్యిస్తున్నాన్నే మరి అలాంటి నా మీదా నీ కన్ను ఎలా తప్పింది దేవుడా? ఏ పనిష్మెంట్ లేకుండా నేను ఇక్కడ నుంచి వెళితే నీ ఫోటో 50 మందికి పోస్ట్ చేసి ఆ 50 మందిని ఇంకో 50 మందికి షేర్ చెయ్యమని ఫేస్ బుక్, వాట్సాప్ లో రిక్వెస్ట్      చేస్తానని" మొక్కుకున్నాను.

ఇంతలోనే ఆయన ఫోన్ పెట్టయడంతో "మే ఐ కమిన్ సార్" అంటు కాబిన్ లోకి అడుగుపెట్టాను.

"ఎస్..కమిన్ మిస్టర్ సుధాకర్, టేక్ యువర్ సీట్.". పైకి నవ్వుతూ అంటున్నా మా మేనేజర్ చత్వారం కళ్ళద్దాల చాటున కళ్ళలో భావం మనసులో మర్మం అర్థం కావడం లేదు నాకు.

"థాంక్స్ సార్. పర్లేదండి పిలిచారు" నుంచోనే ఉన్నాను నేను."ఏం లేదు..మీ చిన్న      మామగారి సంవత్సరికం ఎలా జరిగింది.?" కంప్యూటర్

వైపు చూస్తూనే

"ఏవరు .ఏవరి చిన్న      మామగారు సార్.? తడబడుతు.

"అదేనయ్య      మీ చిన్న మామగారి సంవత్సరికం అని రెండు రోజుల క్రితం లీవ్ తీసుకున్నావు కదా"

అవునుకదా మర్చిపోయాను నేను. రెండు రోజుల క్రితం నేను చిన్న మామగారి సంవత్సరికం      అని శెలవు తీసుకున్నాను. అలా చెప్పడానికి ఒక కారణం ఉంది. కాని దాని వల్ల ఏవరికి ప్రాబ్లెం లేదే. అయినా      ఇప్పుడు ఆ ఫంక్షన్ తో ఏం పనొచ్చింది? నా అనుమానాల్ని ముఖం పైకి కనిపించకుండా నవ్వుతూనే..

"బానే జరిగింది సార్. పాపం చాల మంచి వారండి. ఎవరికి కష్టమొచ్చిన్న ముందుండే వారు సార్". అసలు లేని మనిషి గురించి ఎలా చెప్పాలో , ఏం చెప్పాలో      అర్థం కాక.

“అలాగా.. అవును ఫంక్షన్ ఎక్కడ జరిగింది?”.     ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ పోజ్ లో మేనేజర్.

“ఎక్కడంటే.. ఎక్కడంటే వాళ్ళ ఇంటి దగ్గరే సార్”. భగవంతుడా ఇంకా ఎన్ని అబద్దాలు చెప్పాలో ఇవ్వాళ అని మనసులో అనుకుంటూ

చెప్పాను.

“అలాగా ఇల్లు ఎక్కడా?” .మళ్ళి కంప్యూటర్ వైపు చూస్తూ.

ఇదేంటి దేవుడా ఇవాళ ఇలా బుక్ చేసావు నన్ను లేని అడ్రస్ ఎలా చెప్పాలి అని మనసులో నే అనుకుంటూ అది.అది. అని ఏదో చెప్పబోతుంటే ఆయనే..వు.. ఫీలింగ్ ఎంజాయింగ్ అని ట్యాగ్ కుడా చేసావు. పైగా మన ఆఫీస్   డ్రెస్ లో ఉన్నావు.కామెంట్స్ కుడా బాగా వచ్చాయి”. అంటు మోనిటర్ ని నా వైపు తిప్పి చూపించారు.

ఇలా దొరికిపోయాను ఏంటి దేవుడా. ఆ రోజు మా పిల్లలకి సర్ ప్రైజ్ గా ఉంటుందని గుడికని చెప్పి నెహ్రు జూ కి తీసుకువెళ్ళాను. ఆఫీస్   డ్రెస్ లో ఉండడంతో మా వాళ్ళకి అనుమానం రాలేదు. జూ కి తీసుకువెళ్ళేసరికి   శ్రీమతి, పిల్లలు చాల సర్ ప్రైజ్ అయ్యారు. చాల బాగా ఎంజాయ్ కుడా చేసారు. ఆఫీసులో మాత్రం   చిన్న   మామగారి సంవత్సరీకం అని చెప్పి శెలవు తీసుకున్నాను. నా   సంతోషం అందరితో పంచుకుందామని పిక్ ఫేస్ బుక్ లో పెట్టాను. కాని అదే పిక్ నన్ను ఇలా దోషి గా చేస్తుందని అనుకోలేదు.

కాని ఈ విషయంలో అంతగా ఆబ్జెక్ట్ చెయ్యడానికి ఏముంది? బహుశా నేను అబద్ధం చెప్పినందుకా లేకా డ్రెస్ కోడ్ పాటించనందుకా? నా ఆలోచనలలో నేను ఉన్నాను.

“వాట్ మిస్టర్ సుధాకర్ ఏంటి నువ్వు చేసిన పని. లీవ్ కావాలంటే అబద్ధం చెప్పడం, ఆఫీస్   డ్రెస్ లో హాలిడే ని ఎంజాయ్ చెయ్యడం. వాట్ ఇస్ థిస్ నాన్సెన్స్. నీ లెవెల్ కి చెయ్యదగ్గ పనులేనా ఇవి? ఏవరైన నోటీస్ చేస్తే కంపెని పరువేం కావాలి? ఆ కామెంట్స్ చూసావా? ఎవరు రేస్పాన్స్ వహిస్తారు? ఆగకుండా ఉపన్యాసం సాగిపోతుంది.

“అది కాదు సార్. అది నా వ్యక్తిగతం..ఐనా కామెంట్స్ పాజిటివ్ గానే ఉన్నాయి కదా సార్”..వాక్ ప్రవాహానికి అడ్డు పడుతూ

అన్నాను,

"నో మోర్ వర్డ్స్ సుధాకర్. నీకు వచ్చిన కామెంట్స్ చూసావా ? సూపర్ కంపెని. కూల్ కంపెనీ. . అందుకు మళ్ళీ నీ రిప్లై. థాంక్స్ టు గాడ్ ఫర్ థిస్ కంపెనీ అవి నీకు వచ్చిన కామెంట్స్ కాదు కంపెని కి వచ్చిన కామెంట్స్ లా ఉన్నాయి. ఎవరైనా పై వాళ్ళు చుస్తే ఏమనుకుంటారు. నీకు లివ్ ఇచ్చినందుకు నన్ను అంటారు". కోపం బాధ కలిపినా ఫీలింగ్ తో . నేను చేసిన పని వల్ల నిజంగా నా జాబ్ ఆయన జాబ్ కుడా డేంజర్ లో పడ్డాయేమో అన్నట్టుగా ఉంది ఆయన వాలకం చూస్తుంటే. నా ఫీలింగ్ కుడా ఇంచుమించు అదే.

"నువ్వు చేసిన పనికి పనిష్ మెంట్ ఏమిటో తెలుసా సుధాకర్. అని తన నిర్ణయం చెప్పేలోపు ఆయన టేబుల్ మీద ఫోన్ రింగ్ అయింది. డిస్ ప్లే లో నెంబర్ చూసి ఒక సారిగా అటెన్షన్ పోజ్ లో కి మారిపోయాడు.

"హల్లో గుడ్ మార్నింగ్ సార్..నేనే సార్ మాట్లాడుతుంది. అవును సార్. సుధాకర్ నా సబర్డినట్ సార్. నేనే లివ్ ఇచ్చాను సార్. ఇక్కడే ఉన్నాడు సార్. ఎక్ష్ ప్లనేషన్ తీసుకుంటున్నాను సార్..

ఆయన మాట్లాడుతున్న తీరు చూస్తుంటే ఆ ఫోన్ హెడ్ ఆఫీస్ నుంచి అని అది నా గురించే అని అర్ధం అయింది. విషయం ఎక్కడి నుంచి ఎక్కడి కి పోతుందో అర్ధం కావడం లేదు నాకు. నిజంగా నేను తప్పు చేసిన ఫీలింగ్ వచ్చేసింది నాకు.

"ఏంటి సార్..ఇప్పుడే స్పీకర్ ఆన్ చేస్తున్నా సార్." స్పీకర్ ఆన్ చేసి చైర్మెన్ గారు లైన్ లో అంటు అగ్ని గోళాల ఉన్న కళ్ళ తో చూస్తూ నా వైపుకి జరిపారు ఫోన్ ని.

"మిస్టర్ సుధాకర్ "గంభీరంగా వినిపించింది చైర్మెన్ గారి వాయిస్.

"ఎస్ సార్..నన్ను క్షమించండి సార్.. ఇంకెప్పుడు ఇలా చెయ్యను సార్".. ప్రాదేయపడసాగాను చైర్మెన్ గారిని. నా కళ్ళలో సన్నటి నీటి పొర

"ఇట్స్ ఒకే సుధాకర్..నీకు వచ్చిన కామెంట్స్ చూసాను. మన కంపెనీ గురించి కామెంట్స్ అందుకు నీ రిప్లయ్స్ చూసి ఐ

అమ్ ఇంప్రెసేడ్. నీ లాగే అందరు కంపెని గురించి పాజిటివ్ గా సోషల్ మీడియా లో కామెంట్స్ చేస్తే మన బ్రాండ్ వేల్యూ పెరుగుతుంది."

చైర్మెన్ గారి మాటలు నాకు చివరి నిమిషంలో ఉరిశిక్ష నుంచి తప్పించిన తీర్పు లా అనిపించింది.

"నౌ యు కెన్ గో టు యువర్ సీట్. మిస్టర్ రామం..ఈ ఇష్యూ ని ఇక్కడి తో వదిలేసి నేను అడిగిన రిపోర్ట్ త్వరగా పంపండి." లైన్ కట్ అయింది.

నాకు చాల రిలీఫ్ గా అనిపించింది. కాని మా చాదస్తపు చండశాసనుడు ముఖం మాత్రం వేట మిస్ ఐన పులిలా గాండ్రిస్తూ ఉంది.

"సార్ షెల్ ఐ గో సార్"..నెమ్మది గా అడిగాను.

"ఊ.". అదే గాండ్రిస్తున్న పులిలా.

"హమ్మయ్య" అనుకుంటూ బయటకు వచ్చి గబ గబ ఫోన్ లో ఫేస్ బుక్ ఓపెన్ చేశాను. ఎందుకంటే ఇందాక గణపతి కి మొక్కుకున్న మొక్కు తీర్చుకోవడానికి.




" కిందటిసారి మీరొచ్చినప్పటికి యిక్కడ ఎవరితోనూ పరిచయం యేర్పడలేదు గాని యీసారి చూడండి యీ రెండు నెలలు యిలా గడిచి పోతాయి " అని చిటికె వేస్తూ చెప్పింది శిరీష .

" సాయంత్రం తయారయి వుండండి " గొలు "చూడడానికి వెళదాం " అంటూ కారు స్టార్ట్ చేసి వెళ్ళిపోయింది శిరీష . కోడలు వెళ్లిపోయాక జెట్ లాగ్ తగ్గక పోవడం తో నిద్రకి ఉపక్రమించింది సుమన .

" గొలు అంటే యేదో మాల్ అనుకుంటున్నావా ? దిగు దిగు వచ్చేసం " అంటున్న కొడుకు విజయ్ మాటలతో ఏదో ఆలోచనలో వున్న సుమన యీ లోకంలో కొచ్చింది .

రెసిడెన్షియల్ ఏరియాలా వుంది వరుసగా కట్టిన యిళ్లు పొందికగా ముచ్చటగా వున్నాయి . రోడ్డుకి వారగా పార్క్ చేసిన కార్లని చూసి " మనమే ఆలస్యమైనట్లున్నాం " అంటూ కోడలు గబగబా ఎదురుగా వున్న యింట్లోకి దారి తీసింది వెనకాలే తల్లి కొడుకు లోపలకి నడిచేరు .

ముందు హాల్లో నిండుగా , పద్దతిగా పెట్టిన పెద్ద కొలువు . ఓహో గొలు అంటే బొమ్మల కొలువా ? అను కొంది .

ఎన్ని బొమ్మలో , అన్నీ మట్టివే , ఇలాంటి బొమ్మలు యీ దేశాలలో దొరకడం అసంభవం . మనదేశం నుంచి యెంత శ్రమకి ఓర్చి తెచ్చేరో ? , వారి ఓపికకి మెచ్చుకోకుండా వుండలేకపోయింది .

పదేళ్ళ అబ్బాయి , వాడి పక్కనే ఆరేళ్ళ అబ్బాయి కొలువుకి ఎదురుగా కూర్చొని ఎదురుగా సంగీతం పుస్తకం పెట్టుకొని తోడ మీద కొట్టు కుంటూ సంగీత పాఠాలు పాడేరు . ఆ ఖూనీ సంగతం వినలేక వారిని దిద్దడానికి ప్రయత్నం చెయ్య బోతే శిరీష కళ్ళతోనే వద్దని వారించడంతో ఆ ప్రయత్నం విరమించుకుంది సుమన .

పాటలు , మాటలు , ప్రసాదాలు అయేక ఆఖరు ఘట్టం లోకి అడుగు పెట్టేరు . అదే బాయ్ , గుడ్ నైట్ అన్న మాట .

యింటి ఇల్లాలు చిన్న చిన్న గిఫ్ట్ బేగులు చేతిలో పెట్టింది . రంగు రంగుల పువ్వుల కాయితం తో చేసిన పేపరు బాగ్ చూడ ముచ్చటగా వుంది . ఎంతైనా అమెరికా వాళ్లు అమెరికా వాళ్ళే , యిదే మనదేశం లో అయితే ఓ మాగిపోయిన అరటి పండు , పచ్చరంగు లోకి మారిన తమల పాకులు , ముక్కిపోయిన వక్కపొడి పొట్లం , నాన పెట్టిన శనగలు ఓ చెత్త ముష్ఠి ప్లాస్టిక్ కవర్లో పడేసి యిచ్చెయ్యడం . యిది తన చిన్నప్పటి ముచ్చట . అదే యిప్పుడైతే పై వాటితో పాటు అదే కవర్లో పడేసిన బ్లౌజు పీసు అనబడే బట్ట , పసుపు కుంకుమ పేకెట్లు , కొండొకచో ఓ స్వీటు కుడా అందులోనే పడేసి యిచ్చెయ్యడం . శనగల తడికి స్వీటు నానిపోయి , పసుపు కుంకుమ లతో కలిసి జాకెట్టు బట్ట కి అంటుకోవడం తనకు అనుభవమే . తనూ అలాగే చేసేదనే విషయం మాత్రం మరచిపోయింది సుమన .

అదే కదా మానవ నైజం .

అమెరికా వెళ్లొస్తే చాలు అక్కడి వాళ్లని పొగడడం మనని తిట్టడం చేస్తారు అని ఆడిపోసుకుంటారు గాని వుత్తినే ఎవరైనా యెందుకు అంటారు అని ఆలోచించరు . యీ బేగ్ చూస్తేనే ముద్దొస్తోంది మరి గిఫ్ట్ యింకెంత బాగుంటుందో ? అనుకుంటూ లోపలి వస్తువులు బయటికి తీసింది . గాజు జార్ కొవ్వొత్తి , బలేగా వుందే , యింకా యేవో వున్నట్టున్నాయి అనుకుంటూ బేగ్ ని బోర్లించింది . అందులోంచి కిందపడ్డ వాటిని చూసి కెవ్వున అరిచింది సుమన .

అంత గట్టిగా అరిచినా కొడుకు కోడలు చలించలేదు సరికదా ఏమైందని కూడా అడగలేదు . పైగా ముసి ముసి నవ్వులొకటి అని

వుడుక్కుంది సుమన .

" బేగ్ చూసి బోల్తా పడ్డావా ? " అని యీ సారి గట్టిగా నవ్వసాగేరు .

" అమ్మా మనం వెళ్ళింది యిండియన్స్ యింటికి . అమెరికాలో వున్నా చంద్ర మండలం మీద వున్నా యిండియన్స్ యిండియన్సే " . డ్రైవ్ చేస్తూనే పకపకా నవ్వసాగేడు విజయ్ .

సుమన కెవ్వు మానడానికి కారణమైనవి ఏమిటో తెలుసా మాగిపోయిన అరటి పండు , అందంగా పువ్వులా తయారు చేసిన పసుపు కుంకుమ పొట్లాలు ,యెంత అందంగా కట్టినా చేతికి అంటిన పసుపు కుంకం , నాలుగు వేరు వేరు రంగుల సైజుల గాజులు , పసుపు తాడు , కాలం చెల్లిన వక్కపొడి పాకెట్ .

" పోనీ యీ గాజు జారు బాగుంది కదా " అంది సుమన .

" ఓహో యిది నీకు మొదటిది కదా ? అందుకే మోజు . యింట్లో ఏ పాతికో ముప్పైయ్యో వున్నాయి కావాలంటే యిండియా పట్టుకుపో , మీకు అక్కడ పవర్ కట్ కదా పనికొస్తాయి "

" పోరా పవర్ కట్టులో కొవ్వొత్తులు వెలిగించుకొనే కాలం పోయింది , ప్రతీ యింటా ఇన్వెర్టర్లు వచ్చేయి " అంటూ ఆలోచనలో పడింది సుమన అయ్యో మరీ అన్నయితే ఏంచేస్తాం ?, యిక్కడ పవర్ కట్ కూడా లేదు , దేవుడి దగ్గర వెలిగిస్తే సరి అఖండ దీపం లా ఓ రెండు రోజులు వెలుగుతుంది కదా ? ఛ ఛ కొవ్వొత్తులు దేవుడి దగ్గర వెలిగిస్తే గో హత్యా పాతకం చుట్టుకొంటుందిట .

" అశ్వీజమాసం మొదలయ్యింది కదా యీ నెల , కార్తీక మాసం యిక్కడ యిలాగే యేదో ఒక పేరంటం , ఇలాంటివే చేతిలో పెట్టడం . యింకా యీ నెల ఫరవాలేదు . కార్తీక మాసం లో అయితే ఎవరింటికి పేరంటానికి వెళ్ళి నా చాక్లెట్లు బేగ్ లో పెట్టి యిస్తారు . హేలోవీన్ కి సేకరించినవి " అంది శిరీష .

" చాక్లెట్స్ అయితే మంచిదే కదా ? , హాయిగా తినొచ్చు " .

" అయ్యో అత్తయ్యా అందరు బ్రాండెడ్ వి యివ్వరుగా ? హాఫ్ ప్రైస్ కి వస్తాయని కొంటారు . అవి ఇవాళో రేపో గడువు తేదీ అయిపోయేవో , డాలర్ షాప్ లో కొన్నావో పిల్లలు తెస్తారు . వాటిని యిలా పెరంటాలలో వదిలించు కుంటారు " .

యీ వదిలించు కొనే జబ్బు యిక్కడా ప్రవేశించిందా ? మనసులోనే అనుకొంది సుమన .

అసలు యీ నోములు అనేవి మన సంస్కృతిలొ యెలా ప్రవేశించాయో అన్న విషయం పక్కన పెడితే యిప్పుడు అవి యెంత విజ్రుంబిస్తున్నాయో చూస్తే మాత్రం చిరాకు కలుగుతోంది సుమనకి .

కారు స్టీరియో లోంచి " నోము పండించవా దేవా " అనే పాట వినిపిస్తోంది . నోము అనే మాటవింటే ఒంటి మీద పాములు తేళ్ళు పాకినట్టు అవుతుంది సుమనకి . విశాఖ పట్నం లో వుండే సుమనకి నోములు , వాయనాలు పుచ్చుకోవడం కొత్తకాదు . శ్రావణ మాసం వచ్చిందంటే చాలు నెలంతా నోములే . సాతాళించిన శనగలు , వడలు యిలా రకరకాలైన శనగ వంటలతో పొట్టలు పాడవడం అనుభవమే సుమనకి . భాద్రపదమాసం అంటే యెంతిష్టమో , శూన్యమాసం గా నోములు వుండవు . ఆశ్వీజ మాసం లో మళ్లా నోములు మొదలు .

పుట్టింది , మెట్టింది విశాఖపట్నమే అవడంతో యెన్నో తెలిసిన యిళ్ళు , యెనెన్నో వాయనాలు . డెబ్బై , యెనభై దశకాలలో స్త్రీ లకి నోముల పిచ్చి యింత లేదు . తాంబూలంతో సరిపెట్టేవారు , మహా అయితే శనగలు . యిప్పుడలా కాదు , ప్రతీ దానికి స్టీలు సామానో , జాకెట్టు బట్టలో , చీరలో పెట్టడం . యింటినిండా అవే బట్టలు . మనం పుచ్చుకున్నవి మరొకరికి యివ్వకూడదేమో ? యిస్తే అశుభమేమో అనే సందేహం . దాంతో యింటి నిండా స్టీలు సామానులు ,పనిమనుషులు కుడా తిరస్కరించే చీరెలు , జాకెట్టు బట్టలు , ఫలితం ఏ బీరువా తీసినా కింద పడిపోతూ చీరలే చీరలు .

నోము అంటే గుర్తొచ్చింది మెరూన్ కలరు హెవీ పల్లూ కంచి పట్టుచీర , ఆ చీర కొనుక్కోడానికి తను చేసిన సత్యాగ్రహాలు , హఠం , యెప్పుడూ మాటా మాటా అనుకోని తమ మధ్య జరిగిన మాటల యుద్ధం అన్నీ కళ్ల ముందు తిరిగేయి . దసరా నాడు అమ్మవారికి పెట్టి , రెండో సారి చలిమిళ్ళ నోము అని పిలిస్తే కొత్త చీర నలుగురు అమ్మలక్కలకి చూపించి వారి కళ్ళల్లో కనిపించే యీర్ష ని చూసి ఆనందించాలని యెంత వుబలాటంగా వెళ్ళిందో , చలిమిడి ముద్ద మీద ప్రేమ కూడా వుందనుకోండి . అదేం మాయదారి ఆచారమో కాని ఒళ్ళో చలిమిడి ముద్ద పెట్టాలిట , దాంతో పాటు రెండు అరటిపళ్లు . చలిమిడి ముద్ద యెంత బరువుగా వుందంటే దాన్ని పట్టుకోడానికి కాస్త బలప్రయోగం చెయ్యవలసి వచ్చింది . ఫలితం అరటి పళ్ళు చలిమిడి తో సంగమించి చలిమిడి రూపుదాల్చేయి .అప్పటికి పేపరులో చుట్టి పెట్టినా జరగవలసిన నష్టం జరిగి పోయింది . ఎనిమిది వేల రూపాయల చీర గోవిందా గోవింద .

శుభ్రమైన పండు పెట్టలేని వారు యీ నోములు పట్టడం ఎందుకో అర్ధం కాదు . మాగిపోయి ముద్దముద్దగా అయిపోయిన పండు పెట్టక పోతేనే నయమేమో కదా ? పూజ గొడ్డి పురుషుడు , దానంగొడ్డి బిడ్డలు అంటారు . మరి మాగిపోయిన పళ్లు దానం చేస్తే యెలాంటి పిల్లలు పుడతారు . అలా అనుకుంటే కళ్ల ముందు అమాయక స్పెషల్ చిల్డ్రెన్ కనిపించి వులిక్కి పడింది . అలాంటి పిల్లలు ఆ తల్లి చేసిన దానం ఫలమా ? సైన్స్ యీ వాదనని వొప్పుకోదు , సుమనకి యెందుకో సైన్స్ నే నమ్మాలని అనిపించింది .

పై జన్మలో చేసుకోబోయే భర్త కోసం , పైజన్మలో పనసపండంటి పాపడి కోసం యీ పూజలు . పూజలు నోముల పేరుతో చేసే ఖర్చు అవుసరమా? ఆ డబ్బు యే అనాధాశ్రమానికి యిస్తే యిలలో నే తృప్తి కలుగుతుందికదా . యివన్నీ మనసులో అనుకోవలసినవేగాని బయటికి అంటే యింకేవన్నా వుందా ?

పనస పండు అనుకోగానే నాలుగైదు యేళ్ళ కిందట జరిగిన సంఘటన గుర్తొచ్చి పెదవుల మీదికి సన్నని నవ్వు పాకింది .

విషయం తెలుసుకోవాలంటే నాలుగేళ్ల వెనక్కి వెళ్లక తప్పదు .

నాలుగైదేళ్ళ కిందట తోటికోడలు , మరిది గృహప్రవేశం చేసుకుంటూ వుంటే వెళ్ళింది సుమన . ముందురోజు గృహప్రవేశం బాగా జరిగింది . సాయంత్రం పెద్ద ట్రక్కులోంచి దిగేయి అయిదు అడుగుల పనస పళ్లు . దిగేయి అనే బదులు దొర్లించ బడ్డాయి అంటే సరిపోతుందేమో ? నలుగురు కలిసి ఒకపండు ని కదల్చ లేకపోయేరు . సో మర్నాడు పూజ కాలువ పక్క జరుపుకున్నారు . తోటికోడలు ఆమె అక్కలు మరెవరో యిద్దరు మొత్తం అయిదుగురు పనస కాయల చుట్టూ కూర్చొని పూజ చేసుకొని మళ్ళా జన్మ లో యీ పళ్ల లాంటి పాపాయిలు కలగాలని కోరుకొని ఒకరి తరవాత ఒకరుగా అయిదుగురూ అవే పళ్ళని దానం చేసుకున్నారు . పళ్లు చూస్తే వదల బుద్ది కావడం లేదు . అలాగని మోసేవాళ్ళు లేరు , మోసేవాళ్ళు యెలాగో దొరికినా పనస పండుని కొసే వాళ్ళూ లేరు . పక్కింటి పిన్నిగారు మా ఆయనకి పండు కొయ్యడం వచ్చండి , నేనో పండు తీసుకొనా ? సగం తొనలు మీకు పంపుతా అంది . అడిగిందే తడవుగా సరే అంది తోటికోడలు . పక్కింటి పిన్నిగారి ముగుడు , భీముడు లాంటి వారి అబ్బాయి వచ్చి యేపండు కొస్తే మంచి తొనలు వస్తాయో వారికి తెలిసిన పరిజ్ఞానాన్ని వుపయోగించాలని పళ్ళని కదిపితే తెలిసింది , ఒకటి కన్నా ఎక్కువ చోట్ల పంది కొక్కులు కొరికి పళ్లని రుచి చూసినట్లు . మొత్తం పదహారు దానం పళ్ళు , రెండు నైవేద్యం పళ్ళు . పంది కొక్కులు తక్కువ రుచి చూసిన వో పండుని అవలీలగా భుజానికెత్తుకొని వెళ్లపోయేడు భీముడు .

పళ్ళని చూసిన ఆ అయిదుగురి మొహాలు తెల్లగా పాలిపోయేయి . అందరికీ వారు పూజప్పుడు కోరుకున్న కోరిక గుర్తొచ్చిందేమో ? రాత్రి తొమ్మిదింటికి భీముడు యిన్నే తొనలు తియ్యగలిగేరు నాన్న రేపు మిగతావి తీస్తారుట . అని యాభైయ్యో

అరవైయ్యో తొనలున్న వో పోలితిన్ సంచి యిచ్చి పోయేడు . ఒక్క తొన కుడా చిటికెన వేలు కంటే పెద్దది లేదు . అందరి మనసులలో వొకే ప్రశ్న , అదే అంత పెద్ద పండులో యింత చిన్న తొనలా అని ?

సైజు దేముందిలే రుచి ముఖ్యం గాని అని సరిపెట్టుకొని తొనలు నోట్లో పెట్టుకున్నారు . ఆముదం తాగిన మొహం కొందరి దైతే , అశుద్ధం చూసిన మొహం కొందరిది అయింది . గొంతులో వేసుకున్నదాన్ని బయటికి తీయలేక అలాగని మింగలేక నానా అవస్థలు పడ్డారు . పనస పండు కథ అంతటి తో ముగియలేదు . మర్నాడు మునిసిపాలిటీ వాళ్లు పనసపళ్ళు రోడ్డు మీద వుంచి నందుకు ఫైను , వాటిని అక్కడ నుంచి తొలగించడానికి ఫీజు తీసుకొని వెళ్ళేరు . పక్కింటి పిన్నిగారు యెవరికో ఇల్లు కడుక్కుంటూ యిటు ఏడు తరాలకి , అటు యేడు తరాలకి నైన్ శర్మనీస్ పెడులోంది . ఎవరా అదృష్టవంతులు అనుకుంటే తెలిసీ తెలినట్టుగా , బోధపడీ బోధపడకుండా వుంది . సరిగ్గా వో అరగంట పక్కింటి పిన్నిగారి తిట్లు విన్న తరవాత అర్ధమైంది . అవన్నీ పనసపండు యిచ్చిన మా తోటికోడలికేనని . విషయం ఆరా తీస్తే తెలిసింది నిన్నటి పనస పండు కుళ్ళి అందులోంచి వచ్చిన కంపు నీటితో ఇల్లంతా గబ్బు అయిందని దాన్ని తీసుకు పోవడానికి చెత్తలు ఎత్తేవాడికి యాభై రూపాయలు యివ్వవలసి వచ్చిందని . ఆ యాభై రూపాయలు తోటికోడలు సమర్పించు కుంటేనే గాని పిన్నిగారి తిట్ల ప్రవాహం ఆగలేదు .

యీ విషయం యెప్పుడు గుర్తొచ్చినా సుమన పెదవులు విచ్చుకోక మానవు , యిప్పుడూ అంతే . నయం ఎవరు పెట్టేరో గాని శూన్యమాసాలని అప్పుడు కాస్త ఉపిరి పీల్చుకొవచ్చు .

సుమన ఏదో జ్ఞాపకం వచ్చినట్లుగా " శిరీషా కార్తీక మాసం తో యీ నోములు పూజలు అయిపోతాయిగా " ఆశగా అంది .

" లేదత్తయ్యా , మార్గశిర లక్ష్మి వారాలు , భోగిపళ్లు , సంక్రాంతి , రథసప్తమి అన్నీ సాంప్రదాయంగా జరుపుకుంటారు మీరే చూస్తారుగా " . హత విధీ , విధి హెంత బలీయమైనది , అమెరికా అయితే నోములు , వాయనాలు వుండవని కదూ యీ సమయాన్ని యెంచుకుంది .

సాంప్రదాయం మన్నూ మశానం అంటూ అర్ధం పర్ధం లేని ఆచారాల్ని తరతరాలుగా పెంచి పోషిస్తున్నది ఎవరు ?..... ఎవరు?..... ఎవరు ........

ఎక్కడి నుంచో పీల గొంతు " మనమే " అంది .

మనమేనా ? అనుకొంది సుమన .

మనం పెట్టుకొన్న ఆచారాలను మనం మార్చుకోలేమా ? ఎందుకు మార్చుకోలేం , మార్చుకోవాలి కుడా .... , మార్పు రావాలి .

ఆ మార్పుని యెలా తేగలం అని ప్రశ్నించుకుంటే తట్టిన సమాధానం వస్తుందో రాదో తెలీని పుణ్యం కోసమే అయితే పళ్లు , బట్టలు అనాధాశ్రమాలలోనో , వృద్ధాశ్రమాలలోనో పంచినా వస్తుందిగా ? ...... ,

దానం పాత్ర యెరిగి చెయ్యమన్నారు , కడుపు నిండిన వాడికి పెట్టిన పంచభక్ష్య పరమాన్నాలకన్నా ఆకలితో వున్న వాడికి పెట్టే పట్టెడన్నం గొప్ప . అలాగే మనం యిచ్చే చీరలు లాంటివి కూడా ........

మన దేశమైనా , సంపన్న దేశాన్ని భుజాలు చరుచుకుంటున్న విదేశాలైనా పేదలు , త్యజించబడ్డ వృద్ధులు వుంటూనే వుంటారు వారికోసం ఒక్కరోజు కేటాయించి ఒక్క చిరునవ్వు వారి పెదవులపై తేగలిగితే వచ్చే తృప్తి కన్నా మనిషి జన్మకు యేం కావాలి .

సుమన తనలో కలిగిన ఆలోచనలని కొడుకు కోడలితో చర్చించి కార్యరూపంలోకి తేవాలని నిశ్చయించుకుంది .




రాయి తగిలిన నీళ్ళలాగుంది మల్లేష్ మనసు. నిండు గర్భిణిలా మారిన కళ్ళు ఏ క్షణమైనా కన్నీటిని ఈనేందుకు సిద్ధంగా ఉన్నాయి. తన భార్య ఎప్పుడొస్తుందో? తెలియక సతమతమవుతూ... గతంలోకి మునిగాడు.

- - -

మల్లేష్ పుట్టగానే తల్లి చనిపోయింది. తండ్రి మరో పెళ్ళి చేసుకోలేదు. కష్టపడి కొడుకును చదివించసాగాడు. అవన్నీ బూడిదలో పోసిన పన్నీరైనాయి. మల్లేష్ పది తప్పాడు. మళ్ళీ రాయమని, కష్టపడి చదవమని ఎంతగానో చెప్పాడు. అయినా తండ్రి మాటను పెడచెవిన పెట్టాడు. పైగా ఇంటి పట్టున ఉండకుండా తిరుగుళ్ళు మొదలు పెట్టాడు. కొడుకు గురించి నలుగురు నానా రకాలుగా అనుకుంటుంటే తప్పనిసరి పరిస్థితుల్లో తనతో పాటు గ్రానైట్ ఫ్యాక్టరీలో పనికి తీసుకెళ్ళసాగాడు.

ఒక రోజు ఫ్యాక్టరీలో పనిచేస్తున్న మల్లేష్ తండ్రి ప్రమాదవశాత్తు కరెంట్ వైర్లకు తగిలి, షాక్తో గిలగిల కొట్టుకుంటూ ప్రాణాలు విడిచాడు. మల్లేష్ తల్లిదండ్రులు బతుకుదెరువు కోసం దూర ప్రాంతం నుండి వచ్చారు. పని చేసుకుంటూ ఇక్కడే జీవించసాగారు. తినీ, తినకా రెండు గదులు పెంకుటిల్లు కూడా కట్టుకున్నారు. కాని మల్లేష్ని అనాధను చేసి ఇద్దరూ వెళ్ళిపోయారు. నా అన్నవారు లేకపోవడంతో అదే ఫ్యాక్టరీలో పని చేస్తూ, ఒంటరిగా కాలం వెళ్ళదీస్తున్నాడు మల్లేష్.

తను పనిచేస్తున్న ఫ్యాక్టరీలో ఆఫీసు శుభ్రం చేసి, టీ తీసుకురావటానికి కొత్తగా పనిలో చేరింది రాణి. ఆమెను చూడగానే మల్లేష్ మనసులో ప్రేమ చిగురించింది. మెల్లగా పరిచయం చేసుకున్నాడు. కొద్ది కాలంలోనే ఇద్దరి మనసులు కలిశాయి. ఒకరినొకరు బాగా ఇష్టపడ్డారు. ఆమె కూడా అనాథే అని చెప్పింది. అయినా సంతోషంగా పెళ్ళి చేసుకున్నాడు.

మూడేళ్ళు గడిచాయి. ఇద్దరు పిల్లలూ పుట్టారు. ఖర్చులూ పెరిగాయి. రాణి ఎప్పటిలాగానే ఐదు గంటకు ఇంటికొస్తుంది. మల్లేష్ మాత్రం రాత్రి పదకొండు వరకు ఓవర్ టైమ్ డ్యూటీ చేస్తున్నాడు. ఆలుమగలిద్దరూ కష్టపడ్తూ సంసారాన్ని సమర్ధవంతంగా నెట్టుకొస్తున్నారు.

రోజు లాగానే రాత్రి పదకొండు దాటినా డ్యూటీ చేస్తున్నాడు. కళ్ళ మీద పక్కేసుకుంటున్న నిద్రను నీళ్ళతో తరిమేస్తున్నాడు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా నిద్ర నిక్కచ్చిగా తన సమయ పాలన పాటిస్తుంది. ఈసారి ఉప్పెనలా మల్లేష్ కళ్ళను కమ్ముకుంది. అంతే! పని చేస్తూ చేస్తూ కునుకుపాటుతో ఒక్కసారిగా ముందుకు ఒరిగాడు. రెండు చేతులు కటింగ్ మిషన్లో పడటం, మోచేతుల వరకు కట్ కావడం క్షణాల్లో జరిగింది. బాధతో విలవిల్లాడుతూ ఎలుగెత్తి ఏడ్చాడు.

మల్లేష్ ఇంటి నిండా విషాదం. రెండ్రోజులుగా పొయ్యిలో పిల్లి లేవలేదు. ఇరుగు పొరుగు వారు పిల్లలకు అదో ఇదో పెడ్తున్నారు. కృంగిపోయిన భర్తను ఓదార్చింది రాణి. అయినా మల్లేష్ మనసు కుదుటపడటం లేదు. “పిల్లలకు పెద్ద చదువులు, మంచి ఇల్లు, ఎన్ని కలలు, అన్నీ నీటి మీద రాతలైనాయి. నేనేం చేయాలి రాణి? చేతకాని వాణ్ణి, చేతులు లేని వాణ్ణి అయిపోయాను’ మొండి చేతులు ఊపుతూ గుమ్మానికి తల గుద్దుకుంటూ భోరు భోరున ఏడ్వసాగాడు.

“బాధపడకయ్యా! పని చేస్తుండగానే ఈ ఘోరం జరిగింది కాబట్టి ఎంతో, కొంత నష్టపరిహారం అడుగుదాం” ధైర్యం చెప్పింది.

వారం గడిచింది. నొప్పి నుంచి తేరుకున్నాడు. రాణితో కలిసి ఫ్యాక్టరీకి వెళ్ళాడు. సమయానికి ఓనరు లేడు. రెండు గంటలు కూర్చున్నారు. తరువాత వచ్చిన ఓనర్ను కలిసి తమ గోడు వెళ్ళబోసుకున్నారు. “మావి పేద బతుకులు. రెక్కాడితేనే డొక్కాడుతుందనే విషయం మీకు తెలియంది కాదు. కొంత డబ్బు ఇవ్వండి” ప్రాధేయపడ్డారిద్దరూ.

“మీ నాన్నంటే ప్రమాదవశాత్తూ చనిపోయాడు. కాబట్టి యాభై వేలిచ్చాము. నీది అలా కాదుగా! ఓ.టి. లు చేయవద్దని, చేసినా మిషన్ దగ్గర చాలా జాగ్రత్తగా ఉండమని లక్ష సార్లు చెప్పాను. నువ్వు వినలేదు. నీ పరిస్థితి నాకు తెలుసు కాబట్టి ఈ పది వేలుంచు. అంతకు మించి నేనేం చేయలేను. కాకపోతే రాణిని ఎప్పటిలా పనికి పంపించు. జీతం ఎక్కువిస్తాను” అన్నాడు. ఓనర్ పులుకుబడి ఉన్నోడు కావడంలో మారు మాట్లాడకుండా వెనక్కి తిరిగారు.

రాణి రోజూ పనికి వెళ్తుంది. అందగత్తెం కాదు కానీ ఆకర్షణీయంగా ఉంటుంది. ఓనర్ మనసు మారింది. మొదట్లో చూపులతో వేధించాడు. పోను పోను ఒంటిపై చేతులేయడం, జీతం డబుల్ చేస్తానని, మల్లేష్కి కిరాణం కొట్టు పెట్టిస్తానని ఆశ చూపిస్తూ పిచ్చి పిచ్చిగా ప్రవర్తించసాగాడు. కళ్ళ ముందు కోటి ఆశలు రేపాడు.

ఓనర్ అసలు రూపం బయటపడటంతో పని మానేసింది. జరిగిందంతా మల్లేష్కు చెప్పి కుండపోతగా ఏడ్చింది. అగ్గిమీద గుగ్గిలమయ్యాడు మల్లేష్. “వాడంతు చూస్తానని” ఎగిరెగిరి పడ్డాడు.

“చెత్త వెధవ! వాడితో మనకెందుకు” అంటూ శాంతపర్చింది. కొద్ది రోజుల్లోనే బట్టల షాపులో గుమస్తాగా చేరింది రాణి. ఒక్కతే పని చేయాల్సి రావడంతో బతుకుబండి ఒడిదుడుకులతో సాగుతోంది.

- - -

పంటకు పురుగు, మనిషికి రోగం సహజం. పిల్లాడికి డెంగ్యూ జ్వరం వచ్చింది. రక్త కణాలు బాగా తగ్గాయి. కోలుకునేసరికి యాభై వేలు అప్పు అయింది. మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లుగా బాధతో నలిగిపోయారు.

“రాణీ! ఒకదానెంట ఒకటి మనకెందుకీ కష్టాలు. నాకైతే బతకాలనిపించడం లేదు. మనసంతా కారం చల్లినట్లే ఉంది. నేను పనికిరాని వాడనయ్యాను. మీకే కాదు నాకు నేను కూడా పను చేసుకోలేని దౌర్భాగ్యం పట్టింది.” మల్లేష్ గుండెల్లోని బాధ కన్నీళ్లుగా ఊరటం మొదలైంది.

జీవితం ఇంతగా దిగజారుతుందని రాణి కూడా ఏనాడు ఊహించలేదు. మల్లేష్ను అలా చూస్తూ తల్లడిల్లిపోయింది.

మానసిక సంఘర్షణకు లోనైంది. గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్ చెప్పిన మాటలు "కిరాణం షాపు పెట్టిస్తా"జ్ఞాపకానికి వచ్చింది. 'నేను ఒక్కదాన్నే ఎన్ని రోజులు పని చేసినా ఎదుగుబొదుగుండదు. ఓనర్ని కలిస్తే కష్టాన్నీ గట్టెక్కుతాయి కదా!' ఆ ఊహ మదిలో మెసిలిందో లేదో భయంతో వణికిపోయింది. ఏదో తిన్నాం అనిపించి పడుకున్నారంతా. రాణి మాత్రం రాత్రంతా ఆలోచిస్తూనే ఉంది. 'సరుకు కొనడానికి, ఈ ఏరియా వాళ్ళంతా టౌన్ లోపలికి వెళ్ళి తెచ్చుకుంటున్నారు. ఇక్కడ ఒక్క షాపు కూడా లేదు. కిరాణం పెడితే బాగా నడుస్తుంది. కానీ దీని కంటే ముందు ఒక పని చేయాలి' అనుకుంటూ నిద్రపోయింది.

ఎప్పటిలాగానే బట్టలషాపుకు వెళ్ళింది కానీ సాయంత్రం ఇంటికి రాలేదు. సూర్యుడు పడమర అస్తమిస్తుంటే, మల్లేష్ మనసులో ఆందోళన ఆవిర్భవించింది. 'ఇంకా రాలేదేంటి?' పదే పదే అనుకుంటూ వీధిలోకి, ఇంట్లోకి తిరుగుతున్నాడు. 'ఛ...! అనవసరంగా నిన్న ఏదేదో మాట్లాడాను. ఏమనుకుందో ఏమో? ఎక్కడికి వెళ్ళి ఉంటుంది? ఏం జరిగిందో?' కుర్చీలో కూర్చొని మథనపడసాగాడు.

"అమ్మ ఇంకా రాలేదేంటి నాన్నా?" పిల్లల్లో కంగారు.

"వస్తుందిరా! మన దగ్గరకు వచ్చే ఆటోలు మిస్సై ఉంటాయి. అందుకే ఆలశ్యమైంది కాబోలు. వస్తుందిలే! కాసేపు ఆడుకోండి" అన్నాడు.

ఉన్నట్లుండి ఠక్కున ఏదో గుర్తొచ్చింది. "ఇక్కడి దాకా వెళ్ళొస్తానని"పిల్లలకు చెప్పి, వేగంగా నడుస్తూ పావు గంటలో ఫ్యాక్టరీ చేరుకున్నాడు.

"ఒరేయ్ రవి రాణి ఇటేమైనా వచ్చిందారా?" మెల్లగా అడిగాడు.

"రాలేదురా! ఎందుకు?"

"ఏమీ లేదురా! డబ్బులు అవసరం పడ్డాయి. ఓనర్ గారిని అడుగుదామంది. తనేమైనా నాకంటే ముందొచ్చిందేమోనని. అవును ఈ రోజు ఓనర్ గారు వచ్చారా?" ఇంకా మెల్లగా అడిగాడు.

“పొద్దుటే వచ్చాడు. హడావిడిగా వెళ్ళిపోయాడు”

“అ...వు..నా....” మల్లేష్ మాట తడబడిరది.

“సరే! రేపొస్తారా!” దిగులుతో ఇంటికి చేరాడు. బాగా రాత్రయింది. రాణి కోసం ఎదురు చూస్తూనే ఉన్నాడు. ‘తను పని చేసే షాపు కూడా నాకు తెలియదు. రాణి కోసం ఎక్కడికి వెళ్ళాలి? ఎవర్ని అడగాలి?’ అనుకుంటూ పెద్దగా ఏడ్వసాగాడు. భయంతో బిక్కుబిక్కుమంటూ సగం నిద్రపోతున్న పిల్లలు దిగ్గున లేచారు. “ఏమైంది నాన్నా! ఎందుకేడుస్తున్నావ్?” అంటూ తండ్రి మీద పడి వాళ్ళూ ఏడ్వసాగారు.

“అరే! ఏం కాలేదు. ఏడ్వమాకండి. మీరు పడుకోండిరా” పిల్లలను బుజ్జగించి, ఓదార్చాడు. కాసేపట్లోనే నిద్రబుచ్చాడు. తెల్లవారుజామున కోడికూతతో గతంలోంచి బయటకొచ్చాడు.

- -

తెల్లారింది. పిల్లలు నిద్ర లేచారు. “అమ్మా? అమ్మా?” అడగసాగారు. తల్లి కోసం తల్లడిల్లుతున్న ఆ పసి మనుసును చూసి తట్టుకోలేకపోయాడు. ఏం చెప్పాలో తోచలేదు. “కాసేపట్లో వస్తుందిలే!” అంటుండగానే ఇంటి ముందు ఆటో ఆగింది.

“జాగ్రత్తా...! మెల్లగా...!” అంటూ చేయి పట్టి నడిపించుకుంటూ తీసుకొచ్చి మంచంలో కూర్చోబెట్టాడు ఆర్ఎంపి. సంచిని తెరిచి ఏ మందు ఎలా వేసుకోవాలో పెన్నుతో గుర్తు పెట్టి చూపించాడు.

“ఏమైంది రాణికేమైంది? కాలుకి కట్టేమిటి?”

“రాత్రి బస్టాండ్ ముందు ఆటో గుద్దిందట. సమయానికి పేషంట్ని హాస్పిటల్కు తీసుకెళ్తూ నేను చూసాను. ఆటోవాడే హాస్పిటల్ ఖర్చులన్నీ పెట్టుకొని, వైద్యం చేయించాడు. రాణికి తోడుగా ఎవరు లేరు కాబట్టి రాత్రి అక్కడే వుండి తీసుకొని వచ్చాను.”

అన్నాడు.

“డాక్టర్ గారు మీరు చేసిన సహాయానికి కృతజ్ఞతలు. మీ మేలు జన్మలో మర్చిపోలేము.” మొండి చేతు జోడించాడు మల్లేష్.

‘గింతదానికే దండాలెందుకు మల్లేష్. రాణికి మందు జాగ్రత్తగా వేయించు” వెళ్ళిపోయాడు ఆర్ఎంపి.

- -

“నువ్వెప్పుడూ సాయంత్రమే ఇంటికి వస్తావు కదా? మరి రాత్రి దాకా ఎందుకు ఆగావు?”

“హాస్పిటల్కు పోయిన అందుకే లేటయింది.”

“హా…స్పి…ట…లా….? ఎందుకు? ఏమైంది?”

“నీ గురించే…?”

“నా గురించా?” ఆశ్చర్యంతో నోరెళ్ళబెట్టాడు.

“నీకు చేతు పెట్టిస్తే ఎన్ని డబ్బులవుతాయో తెలుసుకుందామని వెళ్ళాను.”

“మొన్ననే పిల్లాడికి యాభై వేలు అప్పైంది. చేతిలో చిల్లిగవ్వ లేదు. ఏందీ పిచ్చి ఆలోచన?”

“నువ్వు కుమిలిపోతుంటే చూడలేకపోతున్నానయ్యా! ఎట్లా ఉండేటోడివి. ఎలాగైనావు. ఒక్కోసారి నీ బాధ చూస్తుంటే నా బుర్ర

పగిలిపోతుంది'' కంటతడి పెట్టసాగింది.

“ఊర్కో రాణి... ఊర్కో! నువ్వు నా కోసం ఇంత ఆలోచిస్తున్నావనుకోలేదు. కష్టాల్లో పుట్టాల్సింది కన్నీళ్ళు కాదు. కాసింత ధైర్యం. కూసింత ముందడుగు'' అని నిన్ను చూస్తుంటే అనిపిస్తోంది.

రాత్రి నీ గురించి ఆలోచిస్తుంటే నాకో ఉపాయం తట్టింది. మనకున్న ఈ వంద గజాల స్థంలో యాభై గజాలు అమ్ముదాం. ఎటులేదన్నా రెండు లక్షలపైనే వస్తాయి. అప్పు తీరుద్దాం. మిగిలిన డబ్బులతో అప్పుడొకసారి నువ్వన్నావే కిరాణం షాపు అని, అది కూడా పెట్టుకుందాం. ఏమంటావు?''

రాణి ముఖంలో వెలుగొచ్చింది. కొత్త జీవితం తాలూకు ఆశలు మనసు నిండా పురివిప్పాయి.

“మంచి మాట చెప్పావయ్యా!'' అంటూ గుండె లోతుల్లోంచి ఉబుకుతున్న సంతోషాన్ని మల్లేష్ ముఖంపై ముద్దు రూపంలో కురిపించసాగింది.



ప్రతి వ్యక్తి జీవితంలో మాట అనేది ఎంతో విలు వైనది. ప్రతి చర్యా, ప్రతి కదలికా ప్రతి పనీ మాటతోనే ముడిపడి వుంది. ప్రాంతమేదైనా, దేశమేదైనా భాషేదైనా మదిలో మెదిలే భావ ప్రకటనల రూపమే "మాట" .

మాటల్ని తేలిగ్గా తీసుకోడానికి వీల్లేదు. మాటంటే వాంగ్మూలం,    మనసుకు అద్దం.    గొంతులోంచి పొంగుకొచ్చే ప్రతి మాటా...మొత్తంగా జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. నిరాశావాదాన్ని మోసుకొచ్చే మాట మాట్లాడిన ప్రతిసారీ శరీరం కించిత్ కుంచించుకుపోతుంది. భృకుటి కాస్త ముడిపడుతుంది. కళ్లు కాసేపు శూన్యంలోకి చూస్తాయి. గుండె బలహీనంగా కొట్టుకుంటుంది. మెదడు మరింత బేజారైపోతుంది. నిశ్శబ్ద విషాద సంగీతమేదో మన చెవుల్ని తాకుతుంది.

అదే, ఆశావాదాన్ని ప్రతిబింబించే మాట నాభిలోంచి పొంగుకొస్తున్నప్పుడైతే...ఛాతీ ఓ రెండంగుళాలు విస్తరిస్తుంది. కళ్లు మెరుస్తాయి. మెదడులో ఉత్సాహ రసాయనాల వూట పెరుగుతుంది. ఒక్క మాటకే అంత శక్తి ఉంటే...రోజూ అప్రయత్నంగా వాడిపడేసే పదాలు ఇంకెంత ప్రభావితం చేస్తాయో!

******************

రాజేష్ బాగా నీరసంగా ఉన్నాడు. ఆరోగ్యం బాగుండక కాదు. మనసు బాగుండక పోవడంతో.

" మీ అమ్మగారిని చూసుకోవటమా నా పని. అందుకా నన్ను పెళ్ళి చేసుకున్నారు. మీకూ, మన పిల్లాడికి చేయటం వరకే నా డ్యూటీ.    మీ అమ్మగారికి చాకిరీ చేయడం నా డ్యూటీ కాదు. అందుకని ఇక మీదట ఆవిడ మాట నా దగ్గర ఎత్తకండి" అంటూ ముందు రోజు రాత్రి రాజేష్ భార్య సంధ్య రాజేష్ తో కఠినంగా మాట్లాడటమే అతని మనో వేదనకు కారణం.

రాత్రంతా నిద్ర సరిగ్గా లేకపోవడంతో రాజేష్ కు తలనొప్పి మొదలయ్యింది. తెల్లవారు జామున బెడ్ రూములో నుండి హాలులోకి వచ్చి సోఫాలో పడుకున్నాడు. తల్లి గురించిన ఆలోచనలు అతన్ని వేదిస్తూ కలత పెడుతుంటే అతనికి నిద్ర ఎలా పడుతుంది. పడుకోలేక, సోఫాలో కూర్చున్నాడు.

ఏడింటికి నిద్ర లేచిన భార్యతో "సంధ్యా...తలనొప్పిగా ఉంది. వేడిగా కాఫీ ఇస్తావా" అని అడిగాడు.

సమాధానం చెప్పకుండా వెళ్ళిపోయిన సంధ్యను తలచుకుని మరింత బాధపడ్డాడు.

మరో అరగంట తరువాత కాఫీ గ్లాసు తీసుకు వచ్చి టీపా మీద పెట్టి వెళ్ళిపోయింది సంధ్య.

కాఫీ గ్లాసు తీసుకుని కాఫీ తాగుతూంటే కొడుకు నిరంజన్ లేచి రావడంతో, తాగుతున్న కాఫీ గ్లాసును టీపా మీద పెట్టి, వాడిని రెడీ చేయడానికి వాడి చేయి పుచ్చుకున్నాడు రాజేష్.

“డాడీ!...ఈ రోజు ఆదివారం. స్కూల్ లేదు. త్వరగా రెడీ అవక్కర్లేదు" అంటూ తండ్రి చేతిని విధిలించుకుని బాత్ రూమ్ వైపు పరిగెత్తాడు నిరంజన్.

అదిగూడా మర్చిపోయినందుకు తనలో తానే సిగ్గు పడ్డాడు రాజేష్. తిరిగి సోఫాలో కూర్చోబోతూండగా "పేపర్" అన్న కేక విని, గేటు దగ్గరకు వెళ్ళి, పేపర్ బాయ్ గేటులో పెట్టిన న్యూస్ పేపర్ తీసుకుని లోపలకు వచ్చి సోఫాలో కూర్చుని పేపర్ చదవబోయాడు. ఆలోచనలతో సతమత మవుతున్న రాజేష్ కి పేపర్ చదవ బుద్ది కాలేదు. పేపర్ ను టీపా మీద పడేసి, సోఫాలో వెనక్కు వాలి కళ్ళు మూసుకున్నాడు రాజేష్.

టీవీ లో న్యూస్ వస్తున్న శబ్ధం విని కళ్ళు తెరిచాడు.

ఏమీ జరగనట్లు, సోఫాలో వొయ్యారంగా కూర్చుని టీవీ లో వస్తున్న న్యూస్ వింటోంది సంధ్య. పక్క నున్న సింగిల్ సీటర్ సోఫాలో కొడుకు నిరంజన్ ఐపాడ్ పుచ్చుకుని గేమ్ ఆడుతున్నాడు.

ఇష్టం లేకపోయినా టీపా మీదున్న న్యూస్ పేపర్ ను తీసుకుని ముఖానికి అడ్డుపెట్టుకున్నాడు రాజేష్స

డన్ గా ఏదో ఆలొచన వచ్చిన నిరంజన్, గేమ్ ఆడటం ఆపి "డాడీ...ఈ రోజు ఒకటో తారీఖు కదా. ఈ రోజు బామ్మ మనింటికి రావటం లేదా?" అని అడిగాడు.

కొడుక్కి ఏం చెప్పాలో అని రాజేష్ ఆలోచిస్తుంటే "నిరంజన్...బామ్మను తీసుకురావటానికి డాడీ వెళ్ళకపోయినా, మీ పెద్దనాన్న ఆవిడ్ని తీసుకు వచ్చి ఇక్కడ దింపుతారురా...నువ్వేమి బాధ పడకు" టీవీ వైపున్న చూపును మార్చకుండానే పరోక్షంగా భర్తను వెక్కిరిస్తున్నట్టు చెప్పింది సంధ్య.

రాజేష్ ఏదో మాట్లాడాలనుకున్నాడు.    మాట్లాడితే మళ్ళీ సంధ్య రాద్ధాంతం చేస్తుందేమోనన్న భయంతో మాట్లాడకుండా ఉండిపోయాడు.

"మీ పెద్దమ్మకు, ఆమె మాటలు వినే మొగుడు దొరికాడు. అందరికీ అలాంటి మొగుడు దొరుకుతాడా ఏమిటి?"    కొడుకుతో మాట్లాడుతున్నట్టు రాజేష్ ను మాటల బాణాలతో గుచ్చింది సంధ్య.

తల్లి మాటలలోని బావం నిరంజన్ కు అర్ధంకాలేదు.

ఈ లోపు టీపా మీదున్న రాజేష్ సెల్ ఫోన్ మోగింది. సెల్ ఫోన్ స్క్రీన్ మీద రాజేష్ అన్నయ ఫోటో కనబడింది. అది చూసిన సంధ్య "తీయండి...మీ అన్నయ్యే. ఒకాటో తారీఖైతే అద్దె అడిగే హౌస్ ఓనర్ లాగా మాట్లాడతారు చూడండి" ఎగతాలిగా మాట్లాడింది సంధ్య.

రాజేష్ ఫోన్ తీసుకుని "చెప్పన్నయ్యా...వదిన, పిల్లలు బాగున్నారా?" అంటూ సోఫాలో నుండి లేచి నడుస్తూ కొంచం దూరంగా వెళ్ళాడు.

సంధ్య చెప్పినట్లే రాజేష్ అన్నయ్య తిన్నగా విషయానికి వచ్చాడు "ఏమిట్రా రాజేష్...అమ్మని తీసుకు వెళ్ళటానికి ఇంకా రాలేదు. ఏదైనా పని మీద ఉన్నావా? నీకు వీలు కుదరకపోతే చెప్పు...సాయంత్రం నేను వచ్చేటప్పుడు తీసుకు వచ్చి దింపుతా. మీ వదినకు రేపు హాస్పిటల్లో చెక్ అప్ ఉందట" గబ గబా మాట్లాడాడు రాజేష్ అన్నయ్య.

"అన్నయ్యను నిందించి ప్రయోజనం లేదు. వదిన చెప్పిచ్చినట్లు అప్ప చెబుతున్నాడు" మనసులోనే చెప్పుకున్నాడు రాజేష్....."అదంతా ఏమీ లేదన్నయ్యా. రాత్రి ఆఫీసు నుండి వచ్చేటప్పటికి బాగా లేటయ్యింది. లేటుగా నిద్ర లేచాను. లేకపోతే

ప్రొద్దున్నే వచ్చేవాడిని. మీరు ఇంట్లోనే ఉంటారు కదా? నేను ఇంకో గంటలో వస్తాను" అని చెప్పి తిన్నగా బెడ్ రూముకు వెళ్ళి టవల్ తీసుకుని స్నానాల గదిలోకి వెళ్ళాడు.

స్నానం చేస్తున్నంత సేపూ తల్లిని తీసుకు వచ్చిన తరువాత ఇంట్లో జరగబోయే యుద్ధం గురించే ఆలొచించాడు. యుద్ధానికి భయపడి తల్లిని తీసుకు రాకుండానూ ఉండలేడు. ఈ సారి యుద్ధం తీవ్రంగా ఉంటుందని తెలుసు. మానసిక గాయాలు కూడా పెద్దవిగానే ఉంటాయనే ఆలొచన అతనిలో వొణుకు తెప్పించింది. "భగవంతుడా...సంధ్య లో మార్పును తీసుకు రావటం నీ ఒక్కడి వల్లే సాధ్య పడుతుంది. మార్పు ఒక్కటే ఈ రోజు జరగబోయే యుద్ధాన్ని ఆపగలదు. సంధ్యలో మార్పు తీసుకురావటం నీ చేతిలోనే ఉంది. ఏం చేస్తావో నీ ఇష్టం " స్నానాల గదిలోనే దేవుడుని వేడుకున్నాడు.

స్నానం ముగించుకుని, డ్రస్సు మార్చుకుని, హాలులోకి వచ్చి మేకుకు తగిలించిన మోటార్ సైకిల్ కీస్ తీసుకుంటున్నప్పుడు కొడుకు నిరంజన్ తల్లితో మాట్లాడటం రాజేష్ విన్నాడు.

"మమ్మీ...నాకొక సందేహం" అన్నాడు

"ఏమిటా సందేహం" అడిగింది సంధ్య.

"బామ్మకు డాడీ, పెద్దనాన్న అని ఇద్దరు కొడుకులు. అందువలన బామ్మను ఇద్దరూ మార్చి మార్చి చూసుకుంటున్నారు. నేను ఒకడే కొడుకును. నీకు బామ్మ వయసు వస్తే ఒక నెల మాత్రమే ఉంచుకుంటాను. ఆ తరువాత నెల నువ్వెక్కడికి వెల్తావు"

చెంప మీద ఎవరో చెల్లున కొట్టినట్టు అనిపించింది సంధ్యకు. కొడుకు దగర నుండి ఎదురు చూడని ఆ ప్రశ్నతో అమె ముఖమంతా చెమటలతో తడిసిపోయింది.

తాను భార్యను అడగలేని ప్రశ్నను కొడుకు అడిగినందుకు రాజేష్ మనసు ఆనంద పడింది. కానీ పిల్లవాడి మనసులో పడ్డ విష బీజం పెద్ద వృక్షంగా మారకూడదని, ఆ బీజాన్ని వెంటనే ఏరిపారేయాలనే ఆలొచన రావడంతో...

"నిరంజన్...అలా ఎప్పుడూ ఆలొచించ కూడదు. చిన్న పిల్లలప్పుడు, పిల్లలకొసం తమ సుఖాలను త్యాగం చేసి వాళ్ళను

పెద్దవాళ్ళుగా, ప్రయోజకులుగా చేయడానికి కష్ట పడే తల్లి-తండ్రులను వాళ్ల వయసైన కాలంలో పిల్లలే ప్రేమగా చూసుకోవాలి. వృద్ధులైన తల్లి-తండ్రులను బాధ్యతగా తీసుకుని వాళ్ళను చూసుకోవాలి. నువ్వు సగం, నేను సగం అని వేరు చేసే పనిగా చూడ కూడదు. బామ్మ విషయంలో, బామ్మ బాధ్యత ఆమె కొడుకులైన మా ఇద్దరికీ ఉంది. కొడుకులిద్దరినీ సమంగా చూడాలి కనుక బామ్మే ఇద్దరి దగ్గరా మార్చి, మార్చి ఉంటోంది...అర్ధమైందా?" విడమరచి చెప్పాడు రాజేష్.

"అర్ధమయ్యింది డాడీ" అని కొడుకు సమాధనం ఇచ్చిన తరువాత భార్య సంధ్య వైపు చూడకుండా వరాండాలోకి వెళ్ళి మోటార్ సైకిల్ తీసే పని మొదలుపెట్టాడు రాజేష్.

కొడుకు విసిరిన మాటల బాణం, భర్త కొడుకుకు చెప్పిన మాటల ఉపదేశం బాణాలలా మనసులో గుచ్చుకుని హృదయాన్ని కుదుపుతుంటే సోఫాలో కూర్చున్న సంధ్య ఒక్క పరుగున వరాండాలోకి వెళ్ళి రాజేష్ ను చూసి "ఉండండి...అత్తయ్యగారిని తీసుకురావటానికి నేనూ వస్తాను" అని చెప్పింది.

రాజేష్ కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

అవి ఆనందభాష్పాలని సంధ్యకు అర్ధమయ్యింది.




“ నీకు తెల్సా ఉదయ్!మన కమల్ కొత్తబైక్ కొన్నాడు. కవసాకి నింజా 300ఆర్ మోడల్ 296సిసి రెండు ఇంజ న్ల మోటార్బైక్ - దీని ధరెంతో తెల్సురా! రూ.3.5లక్షలు. అట! కొత్తమోడల్ అదిరి పోతున్నదంటే నమ్ము.నిన్న సాయం కాలం చూశాను.దాని రంగూ , హంగూ ! అబ్బ! ఏందుకులేరా చెప్పలేను."

"మరింకేం!మనపాత బైకులతో, కమల్ కొత్త బైకుకు పోటీ పెట్టడ0! అతడికీ తన కొత్త బైక్కు లాంగ్ డ్రైవ్ తీసు కున్న ట్లూ ఉంటుంది. మనకూ ఆది వారం కాలక్షేపం ఐనట్లుంటుంది. ఏమంటావ్ దినూ!"

" బాగాఉంది ,ఉండు ఫోన్ చేస్తాను కమల్ కు" అని తన మొబైల్ అందుకుని రింగ్ చేశాడు."రేయ్ కమల్!ఏరా! కొత్త ‘నింజా ‘మోజులో పాతప్రాణాలు కంటికి కనిపించడంలేదా!"అంటూ స్పీకర్ లో పెట్టాడు ఫోన్ని.

అటు నుండి కమల్ " మరీ అంత దారుణంగామాట్లాడకురా! మీరిద్దరూ ఎప్పటికీ నాప్రాణాలే రా! "

"సరే సరే! మరిని ప్రాణాలు పిలుస్తున్నాయ్! రారా!"

"ఇప్పుడే లేచానురా!కాస్త టైమిస్తారా !"

"అలాగేలే నీవు లేంది నీ ప్రాణాలు ఎక్కడికీ పోవని నీకు తెల్సుగా! ఈరోజు ఉదయ్ కి చాలా బోర్గా ఉందని ఒక ప్రోగ్రాం వేశాం!"

"ఏంటిరా అది!"కుతూహలంగా అడిగాడు కమల్. "నీకొత్త ‘ కవసాకి నింజా ‘ కూ నీప్రాణాలతో రేస్!అంతే "తమాషాగా నవ్వాడు దినేష్.

" అబ్బ! నీధోరణే అంత ,కాస్తంత వివరంగా చెప్పారా!"

" ఓకే అలాగే! నీప్రాణాల పాత బైకులకూ నికొత్త ‘కవసాకి నింజా ’ కీ పోటీ ! అదేరా బైక్ రేసు!"

"ఎప్పుడు, ఎక్కడికి ,ఎన్ని గంటలకు వివరాలు చెప్పరా!" " మరే నీవు వస్తే అన్నీ నిర్ణయిద్దాం .పైగా నీ కొత్త నింజా కూ విందూ గట్రా ఇవ్వవా ఏంట్రా!"

" ఓ ఎస్.ఒక్క గంటలో వచ్చేస్తాను. సరా! "

"ఓకే. రా" అంటూ ఫోన్ ఆఫ్ చేసి " లేరా! ఉదయ్ తయారు కారా! వాడు ఒక్కగంటాలో వచ్చేస్తున్నాడు. నీకు తెల్సుగా వాడికి టైమంటే టైమే!" అంటూ బాత్ రూం కేసి కదిలాడు దినేష్.

కమల్ ఫోన్ ఆఫ్ చేయగానే మళ్ళా మోగింది."హలో!"

"హై కమల్ ! లేచావా ! మార్నింగ్!శుభోదయం ! " కిలకిలా నవ్వింది కిరణ్మై .

" ఓకిరణ్! ఏంటి ఉదయాన్నే ! నాకింత మహద్భాగ్యం!"మహదానందంగా అన్నాడు కమల్ .

" నాదో ప్రపోజల్! నీ కొత్త ' నింజా ' మీద లాంగ్ డ్రైవ్ కెళ్ళాల నుంది కమల్!అక్కడ నీకో సర్ప్రైజ్ న్యూస్" మరోమారు మనోహరంగా నవ్వింది కిరణ్మై. కమల్ వళ్ళంతా పులకరించింది ఆనవ్వుతో .

"ఏంటో ఆ సర్ప్రైజ్ న్యూస్ ! నీ పెళ్ళి కాని కుదర లేదు కదా!" భయం భయంగానే అడిగాడు.

"ఛఛ్ఛా ! అది నీకు సర్ప్రైజ్ ఎలా అవుతుంది.నీకు ఇష్టమైనదే! నీవు సంతోషించేదే లే !మరీఅడక్కు.ఒక్కఅర్ధ గంటలో మా ఇంటి దగ్గరి బస్టాప్ కిరా!" మరో కిలాకిలారావంతో ఫోన్ కట్ చేసే సింది కిరణ్మై. ఇహ కిరణ్మై మళ్ళారింగ్ చేసినా మాట్లాడదని కమల్ కు తెల్సు.'ఐతే ఎలావెళ్ళడం?ఒకర్నే చూజ్ చేసుకోవాలి. కిరణ్మై తోకల్సి తన ప్రాణస్నేహితుల వద్దకెళ్ళటం బావుంటుందా! ఇంత వరకూ వారి వద్ద దాచిన ఒకే ఒక విషయం ఇదే! ఏం చేయాలి! కాని ముందు రెడీ అవుతూ ఆలోచిద్దాం' అని గబగబాతయారై ,తన కొత్త ' నింజా!' తాళాలందుకున్నాడు కమల్.

"ఏరా! బ్రేక్ ఫాస్ట్ తయారైంది. తినిబయల్దేరు." అంది అమ్మ అనూరాధ.

" బాల్కనీ లో కూర్చుని న్యూస్ పేపర్ చూస్తున్న తండ్రి తాతారావ్ "ఏరా కొత్త బైక్కు పూజ చేయించను వెళు తున్నావా!" అని పలక రించాడు. ఇద్దరికీ ఒకే సమాధానం " ఇప్పుడే వస్తాగా!" అని బయల్దేరాడు కమల్. హృదయం డోలాయమా నంగా ఉంది. అటు ప్రాణ స్నేహితులు,. ఇటు గాళ్ ఫ్రేండ్ గుడ్ న్యూస్తో ' - బైక్ స్టార్ట్ చేసి బయల్దేరాడు. ఐదు నిముషాల్లో బస్టాప్ దగ్గ రున్నా డు. చిరునవ్వుతో హేండ్ కర్చీఫ్ ఊపుతూ ఎదు రైంది కిరణ్మై. ఊతగా కమల్ భుజం పట్టుకుని నొక్కి ఒక్క గెంతుతో కమల్ వెనుక ఎక్కి కూర్చుంది కిరణ్మై. ఇద్దరి కిద్దరూ అందమైన వారే! 'మేడ్ ఫర్ ఈచ్ అదర్ 'లా ఉన్నా రు. టైట్సులో కిరణ్మై అందం కమల్ కి వెర్రె త్తి స్తున్న ట్లుంది. వెనకే వీపుకానుక్కూర్చుని నడుం చుట్టూ చెయ్యేసి ,తన ఎత్తైన గుండెలు వీపుకు తాకు తుండగా, ఆకొత్త స్పర్శ కమలను తెలిని అనుభుతికి గురి చేస్తుండగా ,బైక్ తన స్నేహితుల రూం ముందు ఆపాడు.

"ఏయ్! ఇదేంటి ఎక్కడికి తెచ్చావ్!" అంది బెదురుగా బైక్ దిగకుండానే కిరణ్మై .

" భయపడకు కిరణ్! ఇక్కడ నాస్నేహితులున్నారు. అంటూ స్టాండ్ వేసి "ఇప్పుడే వస్తానుండు" అంటూ లోపలి కెళ్ళాడు కమల్. 6.అడుగుల ఎత్తుకు తగిన లావుతో అందమైన,ఆకర్ష ణీయమైన కమల్ ను వెనుక నుండీ చూస్తూ హాయిగా ఊపిరి పీల్చుకుంది కిరణ్మై.

'నా ప్రపోజల్ కమల్ అంగీకరిస్తే నా అంత అదృష్టవతు రాలు మరి ఉండదు.'అనుకుంది.

కమల్ నడుస్తూ 'ఎంతో కాలంగా ఐ లవ్ యూ ' చెప్దామనుకుంటూనే నాన్చు తున్నాను. నిన్ననే చెప్దామ ను కున్నా ధైర్యం చాల లేదు ,ఈ రోజు తప్పక చెప్పాలి. లేకపోతే ఎవరితోనో తన పెళ్ళి కుదిరిందని కిరణ్మై . చెప్పేస్తే నాగతేం కాను.ఈ రోజు ఎలా గైనా చెప్పి తీరాలి.తను అంగీకరిస్తే నా అంద అదృష్ట వతుడీ ప్రపం చంలో నే ఉండడు.'అనుకుంటూ స్నేహితుల రూంలో అడుగు పెట్టా డు. "ఒరే నా మరో ప్రాణం కిరణ్మై నాకొత్త బైక్ మీద ఉందిరా! మీ కింత వరకూ చెప్పనే లేదుగా! ఈ రోజు తన కెలా గైనా ' ఐలవ్ యూ ' చెప్పాల నుకుంటున్నాన్రా! "

" ఓరి నీ! గ్రంధం నడుపుతున్నా వన్న మాట! ఒరే నీవు చెప్పకున్నా నీ పోకడలన్నీ పసి కడుతూనే ఉన్నాం రానాన్నా! మీ రిద్దరూ బ్యాచ్ మేట్స్, ఇద్దరికీ ఒకే మంచి కంపెని లో అధిక జీతంతో క్యాంపస్ ఇంటర్వ్యూలో జాబ్స్ వచ్చాయి.మరింకేం! ఈ లాంగ్ డ్రైవ్ ' లో నీ లవ్ ఎఫైర్ సక్సెస్ ' కావాలని కోరుకుంటున్నాం రా!.నీవు కొత్తా బండి కొన్నావని వినగానే అనుకున్నరా! ఏదో కధ ఉందనీ, అది చివరి దశకొస్తూందనీనీ. " అంటూ ఇద్దరూ షేక్ హ్యాండిచ్చి బయల్దేరారు.

"ఎక్కడి కెళదాం ! చెప్పండి." అన్నాడు కమల్ నడుస్తూనే!

" ఒరే ముందుగా తాజ్ లో బ్రేక్ ఫాస్ట్ చేసి, మైసూర్ వెపు వెళదాం ,ఎవరు ముందుగా అరవై కిలి మీటర్ల దూరం లో ఉన్న శివాల యం దగ్గరకెళ్ళి ,తిరిగి తాజ్ చేరుతారో వారిదే గెలుపు."అన్నాడు ఉదయ్.

" ఛ ఛా ! గాళ్ ఫ్రెండ్ తో అరవై కిలోమీటర్సేంటిరా! ఆదీ కొత్త నింజా మీద ముందువందల కిలో మీటర్స్!" అన్నాడు కమల్.

"ఒరే వీడికి గాళ్ ఫ్రెండ్ వెనక కూర్చుని నేరుగా స్వర్గానికి వెళ్ళాలని ఉన్నట్లుందిరా! కానీ మన మెందుకు వద్దనాలి." అన్నాడు అనంత్. సరే అనుకుని కిరణ్మైకి వారిని పరిచయం చేసి, బయల్దేరారు అంతా టిఫిన్ ముగించి. దినేష్,

ఉదయ్ ల బైక్ ముందు వెళు తుండగా చిన్నగా మాట్లాడు కుంటూ జోకులేసు కుంటూ నవ్వుకుంటూ వెనగ్గా వెళు తున్నారు కమల్ ,కిరణ్మి.   "కిరణ్! గుడ్ న్యూసన్నావ్!"   తల కొంచెం పక్కకు త్రిప్పి అడిగాడు కమల్ .

" నీవు నిన్న అన్నావ్ ! నాకో గుడ్ న్యూసని ముందు నీవు   చెప్పు." గోముగా అంది కిరణ్మి. "లేడీస్ ఫస్ట్ కదా! నీవేచెప్పు."

" ఈ మాటలతో మమ్మల్ని ములగ చెట్టెక్కించాలని మీ మగవారి ప్లాన్." డొక్కలో ఓపోటుపొడిచి వీపుమీద ఓముద్దిచ్చింది కిరణ్మి.

కమల్ మనస్సు ఏదో మైకంలో మూలిగింది. ముందుపోతున్న స్నేహితులు   చేయి ఊపారు.

"కాదు కిరణ్! ముందు నీవే చెప్పు, నాకు సిగ్గేస్తుంది బాబూ!" ముద్దుగా అంది కిరణ్మి.   "అంత సిగ్గేసే మాటుంటే   చెప్పొద్దులే పోనీ.నేనూ చెప్పను."అన్నాడు బెట్టుగా కమల్.

" పో నీ వెప్పుడూ ఇంతే! నన్ను ఇరికించి నవ్వుతుంటావు. సరే! కళ్ళు మూసుకో మరి,నా వైపు చూడకు."

"కళ్ళెలా మూసుకోను బైక్ డ్రైవ్ చేస్తున్నానాయె! నీవై పెలాగూ చూడలేను , నీవు వెనుక నేను ముందూనూ. చెప్పేయ్ చెప్పె య్!" వెనుక ఉన్న కిరణ్మిబుగ్గను ఒక్కచేత్తో తడుతూ అన్నాడు కమల్. పక్కనే వెళుతున్న జనాలు వారి వంక వింతగా చూస్తున్నారు. కొందరైతే ప్రేమ జంటో, కొత్తగా పెళ్ళైన వారో, “ఐనా ఇంత ఇదేంటీ, బైక్ డ్రైవ్ చేస్తూ సరసాలా!" అనుకుంటున్న మాటలు కొన్ని వారి చెవిన పడక పోలేదు కూడా.

కమల్ భుజమ్మీద తన ముఖం   ఆనించి   " కమల్ ఐ లవ్ యూ." అంటూ ముద్దు పెట్టేసింది. కమల్ కు శరీరమంతా తేలిపోగా, ఎంత కాలంగానో తన మనస్సులో ఉన్న విషయం చెప్పలేక తటాపటా యిస్తున్న తన కంటే కిరణ్మి మేలనిపించి,   ఏ దేవతో వర మిచ్చినట్లూ మనస్సు తూలు తుండగా హాయిగా గుండె నిండా   ఊపిరి పీల్చుకుంటూ " ఐటూ" అనేశాడు ప్రేమగా.   హుషారుగా   ఈల కూడా వేశాడు. దూరంగా ఉన్న స్నేహితుల బైకును కలిసి తనప్రేమ సఫలం ‘విషయం తెలపాలని వేగంగా బైక్ తోల సాగాడు . దగ్గరగావెళ్ళి

" సక్సెస్   సక్సెస్ " అని అరిచి , " చూడరా ఇప్పుడీ ఆనందంలో ఎలా బైక్ తోలి, విజయం సాధిస్తానో !" అంటూ మరింత వేగంగా

బైక్ తోలసాగాడు.

ఆ వేగానికి భయం గా కిరణ్మై, కమల్ వీపుకు అతుక్కుపోయి , తన ఎదనంతా ఆనించి ముందు నుంచి చేతులు పోనిచ్చి గట్టిగా ఆలిం గ నం చేసుకుంది. ఆ సుఖానికి కమల్ వేగం ఇంకా పెంచాడు. గాలిలో పోతు న్నట్లున్న ఆకొత్త నింజా వేగానికి పక్కన వెళ్ళే వారంతా దూరంగా వెళ్ళ సాగారు. వెనుక నుంచి దినేష్, ఉదయ్ అరుస్తున్నా, వేగ మింకా పెంచి దూసుకు పోసాగాడు కమల్. అంత వేగంగా బైక్ తోలు తున్న కమల్ ఒక్క మారు భయంగా తనను అంటుకు పోయిన వెనుక ఉన్న కిరణ్మై ని చూద్దామని తల వెనక్కు తిప్పాడు. అంతే జరగ రానిది జరిగిపోయింది.డివైడర్ను కొట్టుకు న్న బైక్ ఆ పోజిట్ సైడ్ కు ఎగిరి పడింది.ముక్కలు ముక్కలైంది , బైక్ పార్ట్సన్నీ రోడ్డుమీదముక్కలు ముక్కలుగా వెదజల్ల బడ్డాయి . ఆఇద్దరు ప్రేమికులూ గాల్లోకి పైకి లేచి కొన్ని అడు గుల దూరంలో రోడ్డు మీదకు పడి, రోలర్స్ లా దొర్లి వేగంగా వస్తున్న పెద్ద 12 చక్రాల ట్రక్ టైర్ల క్రింద కెళ్ళి పోయారు. ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసి పోయాయి.

"ఇదండీ ఈకాలపు కుర్రకారు వేగం! ఎక్కడికో అంత వేగంగావెళ్ళాలని తపన. ఫలితం ఇది"అంటూ చుట్టూ చేరినవారు మాట్లాడు కోడం పై కెళ్ళిన ఆత్మలు వింటున్నాయ్! 'కాస్త వేగం తగ్గించాల్సింది - నీవు నా వైపు చూడకుండాల్సింది.అనుకుంటున్న వారి మాట లు ఎవ్వరికీ వినబడలేదు.



“నీవు ఈ జవాబు చేబుతావని అనుకోలేదమ్మా” ఫోనులో కూడా కూతురు శాంతి గొంతులో కోపం తెలుస్తూంది పార్వతికి

“నీవు పోయిన వారం విషయం చెప్పినప్పటి నుండీ ఆలోచిస్తూనే వున్నాను శాంతి, పరిస్థితులు ఇలా వచ్చాయి కదా”

“అంటే నీకు ఏది ముఖ్యమో తెలుస్తూంది”

“అలా అనకు శాంతీ, ఇప్పటికే నీ కానుపులకు రెండు సార్లు అమెరికా రాలేదా?”

“ఇప్పుడు కూడా అలాంటి బాధ్యతే అనుకోవచ్చు కదా”

“నిజమే...బాధ్యత అని నీవు గుర్తు చేస్తే ఇక్కడ కూడా నా బాధ్యత వుందమ్మా...నీకు తెలియదు నాన్నమ్మ ఎంత చేసిందో”

“సరేలే నీతో వాదించే వోపిక నాకు లేదు. అమెరికా రమ్మంటే రాననే దానివి నీవే” అని టప్పుమని ఫోనుపెట్టేసింది శాంతి.
నిట్టూరుస్తూ ఫోను గొంతు నొక్కి వెనుదిరిగింది పార్వతి ఇంతసేపూ ఫోను సంభాషణ వింటూ వున్న రామా రావు

“ఇంకోసారి ఆలోచించు పార్వతీ...నేను వుంటాను కదా ఇక్కడ అమ్మ దగ్గర”

“మీరు వున్నా కొన్ని చేయలేరు” భర్తతో అంది.

“పనిమనిషిని పెడదాం దానిదేముంది?”

“అదే వద్దనుకున్నానండీ ..” అంటూ అత్తగారి రూములోకి నడిచింది పార్వతి.      మంచం మీద ముడుచుకుని పడుకున్న అత్తగారు సుందరమ్మ సన్నటి స్వరం తో

“ఎవరు పార్వతీ ఫోను?” అంది.

“శాంతి చేసింది అమ్మా”

“ఏమిటి బాగున్నారు కదా”

“బాగున్నారు..వూరికే చేసింది. మీకు హార్లిక్స్ కలుపుకు వస్తాను” అని అక్కడ నుండీ కదిలింది. సుందరమ్మకు ఎనభైయ్యేళ్ళు. పదిహేను రోజుల క్రితం బాత్రూం లో కాలుజారి పడింది.

ఎక్సరే తీస్తే పాదం దగ్గర ఎముక కొద్దిగా విరిగిందనీ ఈ వయసులో ఆపరేషను చెయ్యడం కన్నా కట్టు కడితే ఎముక అతుక్కో వచ్చనీ డాక్టర్లు చెప్పడంతో కట్టు కట్టించారు. కాలు కింద పెట్టకూడదని చెప్పడంతో అన్నీ మంచం మీదే అమరుస్తోంది పార్వతి.

ఇలా చేయించుకోవాల్సి వస్తోందని సుందరమ్మ వాపోయినా, అత్తగారికి ఎంత చేసినా ఋణం తీరదన్న భావనతో ఇష్టంగా చేస్తూంది పార్వతి. అన్నం కూడా మిక్సీ పట్టి జావలాగా చేసి స్పూనుతో తినిపిస్తుంది. వొళ్ళంతా వేడి నీళ్ళబట్టతో తుడిచి బట్టలు మారుస్తుంది రోజూ..రోజుకు రెండు సార్లు పక్కకు తిప్పుతూ బెడ్ సోర్స్ రాకుండా చూస్తుంది..బెడ్ పాన్ పెట్టి అవసరాలను తీరుస్తుంది.

మధ్యాహ్నం కాఫీ ఇద్దామని వస్తే సుందరమ్మ బాగా నిద్ర పోతున్నట్టు వుంటే అక్కడే కుర్చీలో కూర్చుంది పార్వతి. ప్రశాంతంగా నిద్ర పోతూ వున్న అత్తగారిని చూస్తూ వుంటే ‘ఇది నీ బాధ్యత కాదా’ అన్న శాంతి మాటలు గుర్తుకు వచ్చాయి.

జీవితంలో ‘బాధ్యత’ అన్నది నేర్పిన మనిషే సుందరమ్మ!

ఎన్ని సంఘటనలు జ్ఞాపకం చేసుకోగలదు?

చిన్నప్పుడే అమ్మను కోల్పోయిన తనకు ఈ ఇంటికి కోడలుగా వచ్చాక అమ్మ ప్రేమను పంచిన తీరు మరవగలదా?

శాంతి పుట్టినప్పుడు కానుపు కష్టమైనప్పుడు ఆమె తనకు సహకరించిన విధానం,

భర్త రామారావు కు రెండేళ్లు ఉద్యోగం పోయి అవస్థ పడ్డప్పుడు అన్నిటికీ తానై ఆదుకున్నదెవరు?

శాంతి ఇంజనీరింగు      ఫీజు కట్టడం కోసం      కష్టపడుతూ వుంటే అత్తగారే వూర్లో ఉన్న ఇంటిని అమ్ముదామని ఒత్తిడి చేసి

'పిల్ల చదువు ముఖ్యం' అన్నప్పుడు ఆమె పాదాలు తాకిన      తనను ఆప్యాయంగా కౌగలించుకుని

"పిల్లలు బాగుపడాలి పార్వతీ " అని పిల్లల పట్ల తన బాధ్యతను గుర్తు చేసిన మనిషి తను.

శాంతి చదువు అవగానే మంచి ఉద్యోగం సంపాదించుకున్న తరువాత కోరి పెళ్లి చేసుకుని అమెరికా తీసుకెళ్ళిన అల్లుడిని చూసి అమితంగా ఆనంద పడింది ఆమే!

అంతెందుకు శాంతి రెండు కానుపులకీ "మీరు వెళ్ళిరండి..నాకేమీ పరవాలేదు "అని చెప్పి మరీ అమెరికాకి పంపిన అత్తగారు ఎంతమందికి దొరుకుతారు?

ప్రతి విషయం లోనూ బాధ్యత గా నిర్వర్తించిన అత్తగారు నడవలేక పడక మీద వున్నప్పుడు బాధ్యత పేరుతో తను శాంతి దగ్గరికి వెళ్ళగలదా?

ఆలోచిస్తే ఆమె కాలు బాగయినా 'ఈ వయసులో ఒంటరిగా ఒదిలే ప్రసక్తే లేదు' అనుకుంది గట్టిగా పార్వతి.

అయితే కొద్ది రోజులుగా ఎడతెగని బ్లీడింగు జరిగి గైనకాలజిస్టు ని సంప్రదించిన శాంతి, ఆమె సలహాతో కొద్దిరోజులు మెడిసిన్స్

వాడినా కంట్రోల్ కాక పోవడం తో గర్భసంచి తీసి వేయడం మంచిదని నిర్ణయానికి రావడం జరిగింది. పాప స్కూలుకి వెళ్ళినా, బాబు చిన్నవాడు కాబట్టి అమ్మ తోడుగా వుంటే ఒక నెల లోగా ఆపరేషను చేయించు కోవచ్చునని ఆశ పడింది. ఇది తెలిసాక పార్వతి మనసు చాలా ఆందోళన చెందింది. ఒక వైపు కూతురు, మరోవైపు మంచం లో వున్న అత్తగారు...ఎవరిని వదులుకో గలదు?

ఆలోచిస్తే శాంతి కంటే అత్తగారికే తన అవసరం ఎక్కువ అని నిర్ణయానికి వచ్చి శాంతి తో చెబితే కోపగించుకుంది...తన నిర్ణయం తప్పా???? అమెరికా రమ్మంటే అన్నీ వదులుకుని వెళ్ళిపోదామని అనుకుంటారా??

ఎడతెగని ఆలోచనలు.....

సుందరమ్మ కదలటం తో లేచి దుప్పటీ సరిచేసింది.

సాయంకాలం మళ్ళీ ఫోను చేసింది శాంతి.

“అమ్మా ఒకసారి నాన్నమ్మతో మాట్లాడతా...”అంది.

ఫోను తీసుకుని రూము లోకి వెళ్లి సుందరమ్మ చేతిలో ఫోను పెడుతూ

“శాంతి మాట్లడుతుందిట”అంటూన్న పార్వతి ని చూస్తూ ఫోనులో మాట్లాడసాగింది సుందరమ్మ.

“శాంతి ఎలా వున్నావురా? అల్లుడుగారు బాగున్నారా? పాప స్కూల్ కి వెడుతోందా? బాబు నడుస్తున్నాడా?” ప్రశ్నల వర్షం కురిపించింది సుందరమ్మ.

“అందరూ బాగున్నాము నాన్నమ్మా..నీ ఆరోగ్యం ఎలా వుంది?”

“పరవాలేదు శాంతీ బాగానే వున్నాను. నాకు అన్నీ చేసిపెట్టడానికి మీ అమ్మ వుందిగా..నడవకూడదు అన్నారు కదా బాత్రూం కి పోలేను. బెడ్ మీద వుండటం నరకం...చేసే వాళ్ళు వున్నారని అంటారు కానీ చేయించుకోవడం ఇంకా నరకం..దేవుడు నన్ను తీసుకెళ్ళడానికి ఎందుకింత ఆలస్యం చేస్తున్నాడో..”

“అలా అనకు నాన్నమ్మా “

“నా సంగతి ఇంతేలే కానీ నీవెట్లా వున్నావు?”

“అమ్మ ఏమీ చెప్పలేదా?”

“ఏమయిందే? నాకు తెలియదే?”

“ఒక ఆపరేషను చేయించుకోవాలి నాన్నమ్మా... నీకు బాగాలేకపోయింది కదా అమ్మకు రావడానికి కుదరదేమో..”

“అయ్యో ఏమి ఆపరేషను తల్లీ... మీ అమ్మను పంపుతాలే..నాకు మీ నాన్న తోడు వుంటాడు.”

“నీవు ఇట్లా వుంటే అమ్మ రాదులే నాన్నమ్మా...పరవాలేదు”

“అట్లా అనకే నేను మీ అమ్మను ఒప్పిస్తాను. రేపో మాపో పోయేదాన్ని నాకోసం వుండక్కరలా..నీకే అవసరం అమ్మ తోటి...” ఆత్రుతగా అంది సుందరమ్మ

“అది కుదరదులే నాన్నమ్మా..నీ ఆరోగ్యం జాగ్రత్త” అని ఫోను పెట్టేసింది శాంతి.

“పార్వతీ..పార్వతీ..” కొంచెం గట్టిగానే పిలిచింది సుందరమ్మ.

"ఏమ్మా...అంత      గట్టిగా అరవద్దు..ఆయాసం వస్తుంది"

"శాంతికి ఆపరేషను అని నాకు ఎందుకు చెప్పలేదు?" నిలదీసింది.

"చెబితే మీరు అదే యోచన చేస్తారని చెప్పలేదు. పర్వాలేదు అల్లుడు రవి మానేజ్ చేస్తాడు."

"అదేమిటే అట్లా అంటావు? మన బిడ్డకి అవసరం వచ్చినప్పుడు ఆదుకోవాలి కదా. నన్ను రాము చూసుకుంటాడు లే. నీవు వెళ్ళు." ఖచ్చితంగా అంది సుందరమ్మ.

"అమ్మా మీరు ఇప్పుడున్న పరిస్థితి లో ఆయన చెయ్యలేరు. నేను ఎక్కడికీ పోను."

"మొండితనం      చెయ్యకు పార్వతీ, పిల్లలకు సాయపడటం మన బాధ్యత"

"అమ్మా మీరు మాకు ఎన్ని చెయ్యలేదు? ఇప్పుడు మంచాన వున్న మిమ్మల్ని వదలిపోనా??"

"నేను చేసాను అంటే అది 'బాధ్యత' పార్వతీ.." అంటూన్న ఆమె మాటలను మధ్యలోనే తుంచేస్తూ

"మీరు మాకోసం 'బాధ్యత' అంటూ చాలా చేసారు అమ్మా...మీ పట్ల నా బాధ్యత తీర్చుకోనివ్వండి."

"నిండు      నూరేళ్ళూ జీవించాల్సిన నీ కూతురికి సహాయపడటం బాధ్యతా?? కాటికి కాచుకున్న నా దగ్గర సేవ చెయ్యడం బాధ్యతా?? నీవు ఇంకేమీ మాట్లాడకు" ఆయాసం వచ్చింది సుందరమ్మకు. దగ్గరగా వచ్చి చాతీ నిమురుతూ కూర్చుంది పార్వతి.

అత్తగారి ఆలోచన ఇలా సాగుతుందనే శాంతి సంగతి తెలియ నివ్వలేదు ఇన్ని రోజులూ.

“అమ్మ మీరు భోంచేసి పడుకోండి తరువాత మాట్లాడదాము.” అంటూ వంటింట్లోకి వెళ్ళింది పార్వతి. వంటింట్లో పని పూర్తి అయ్యాక బోజనాలు తతంగం తరువాత అత్తగారికి టాబ్లెట్స్ ఇవ్వాలని వస్తే

“పార్వతీ, బీరువాలో పెట్టమని ఇచ్చిన సంచి లో ఒక చిన్న డబ్బీ వుంటుంది చూస్తావా?”

ఎప్పుడో ‘ఇది దాచు’ అని సుందరమ్మ ఇచ్చిన చిన్న సంచి బీరువాలో పెట్టిన సంగతి గుర్తుకు వచ్చింది.

“ఇంతపొద్దులో దేనికి? పడుకోండి..రేపు చూస్తాలే” అంటూ టాబ్లెట్స్ ఇచ్చింది.

“లేదు నీకొక సంగతి చెప్పాలి...తీసుకురా” అంది. ఇక చెప్పినా వినదని బీరువాలోని సంచి తెచ్చింది. దానిలో ఉన్న చిన్న డబ్బీబయటకు తీసి అత్తగారి చేతిలో పెట్టింది. దాన్ని తెరిచి అందులో వున్న చిన్న బంగారు ఉంగరం తీసి పార్వతి చేతిలో పెడుతూ

“ఇది రాము పుట్టినప్పుడు మా పుట్టింటి వాళ్ళు ఇచ్చిన ఉంగరం. దీన్ని శాంతి కొడుక్కు ఇవ్వాలి పార్వతీ ఇక్కడకు వచ్చినప్పుడు నేనే ఇద్దామని అనుకున్నా అందుకే నీవు అమెరికా వెళ్ళినప్పుడు ఇవ్వలేదు”

“ఈసారి శాంతి ఇక్కడకు వచ్చినప్పుడు ఇద్దాం లే అమ్మా, మీరే ఇద్దురు గానీ...”

“అన్ని రోజులు నేను వుంటానా?అని అనుమానంగా వుంది. అందుకే నా కెందుకో నీవు ఈ సారి తీసుకెడితే బాగుంటుందని పిస్తుంది.”

“మీరు ఎన్నైనా చెప్పండి అమ్మా, ఇప్పుడు నేను మిమ్మల్ని వదిలి వెళ్ళను అంతే” అంది ఖచ్చితంగా .

"మొండి కేయ్యద్దు పార్వతీ"

"మీరే ఈ ఉంగరం లింకు పెట్టి నన్ను తరిమేయ్యాలని చూస్తున్నారు.." అంటూ ఆ డబ్బీని సుందరమ్మ దిండుకింద పెడుతూ "ఇక్కడే వుండనివ్వండి రేపు తీసి పెడతా మీరు ఎక్కువ ఆలోచించకుండా పడుకోండి "అని దుప్పటి కప్పింది.

పార్వతి వైపు నిస్సహాయంగా చూస్తూ కళ్ళు మూసుకుంది సుందరమ్మ. పడుకో బోయే ముందు రామా రావు తో చెప్పింది పార్వతి

"అమ్మను చూసుకోవడమే నా ప్రస్తుత బాధ్యత...మీరు అర్థం చేసుకోండి."అని.

కూతురు ఒక పక్క, అత్తగారు ఒక పక్క ప్రశ్నిస్తూ వున్నట్టే అనిపించి కలత నిదురతో నే రాత్రి గడిచింది పార్వతికి

తెల్లారింది. అత్తగారికి కాఫీ తీసుకుని సుందరమ్మ రూములోకి వచ్చి"లేస్తారా.." అంటూ సుందరమ్మ భుజం మీద చేయ్యేసింది. కదలకుండా వుందనిపించి చెయ్యిపట్టుకుంది. చల్లగా అనిపించేసరికి ముఖం తనవైపుకు తిప్పి "అమ్మా అమ్మా"అంటూ గట్టిగా పిలిచింది. ఆ శబ్దానికి రామారావు లేచి వచ్చాడు.

"అమ్మను చూడండి ఒకసారి .." అంది గాబరాగా..

రామారావు సుందరమ్మ చెయ్యి పట్టుకుని నాడి చూసి "నాడి ఆడడంలేదు పార్వతీ"అన్నాడు చెయ్యి దించుతూ. అప్పుడు సుందరమ్మ చేతి నుండీ కిందపడింది 'డబ్బీ'.. చిన్న శబ్దం చేస్తూ. దాన్ని చూడగానే ఏడుపు వచ్చింది పార్వతి కి అత్తగారు ఎంత కృతనిశ్చయం చేసుకుని వెళ్లి పోయారో తెలిసి వచ్చింది.. అరమోడ్పు గా వున్న సుందరమ్మ కళ్ళని మూస్తూ ఆమె తలని చాతీ కి ఆనించుకుంటూంటే పార్వతి మీద ఒదిగిపోయి 'నీ బాధ్యత నిర్వర్తించు పార్వతీ నేను అడ్డు రాను' అంటూ వున్నట్టే అనిపించింది పార్వతికి.